# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 06 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 208 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:25 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

**11మందికి చోటు... ప్రమాణ స్వీకారంచేసిన మంత్రులు**

రాంచి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సొరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి

మిగతా1 2లో..

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ శ్రీధర్

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు

మిగతా 2లో..

### మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా

# ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

**ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం**
**డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం**



ముంబై, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎఙజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే

మిగతా 12లో..



### ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో

# కేటాయిస్తాం

**అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత**

**వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు**

- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్దిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు

మిగతా 2లో..

## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

### ఇస్రో రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్

శ్రీహరికోట, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు.

మిగతా 2లో..



## ప్రయాణికులకు తీపికబురు చెప్పిన రైల్వే

### జనరల్ బోగీలను పెంచనున్న సౌత్ సెంట్రల్ రైల్వే



న్యూఢిల్లీ, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి): ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. అవి కూడా ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఎల్.హెచ్.బి కోచ్ లు ఉంటాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. జోన్ పరిధిలోని 21 జతల రైళ్లకు అదనగా 80 ఎల్.హెచ్.బి బోగీలను అందుబాటులోకి తీసుకొస్తామన్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు. రైళ్లలో పేదలు ప్రయాణించే

మిగతా 12లో..

## హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

- రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు
- ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశాం
- రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది
- మహాలక్ష్మి పథకంతో నష్టాల నుంచి గట్టెక్కిన ఆర్టీసీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): మహాలక్ష్మి పథకం అమలుతో రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థను నష్టాల నుంచి గట్టెక్కించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 115 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని వివరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్టీసీ, రవాణశాఖ స్టాళ్లను పరిశీలించారు. రవాణాశాఖ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి, రవాణాశాఖ, ఆర్టీసీ విజయాలపై కరపత్రం విడుదల చేశారు. 54 మంది ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలిచ్చామని ఒక్కటి

మిగతా 2లో..

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

**పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..**
**తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు**

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం

మిగతా 12లో..

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

### హరీష్‌తో పాటు కౌశిక్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

- హరీశ్‌రావును గచ్చిబౌలి పీఎస్‌కు తరలింపు
- ఇది ప్రజాస్వామ్య పాలన కాదు..
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన..!
- ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు
- ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?
- మా నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం..
- తక్షణం విడుదల చేయాలి
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించడానికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆయన్ని అడ్డుకున్నారు. బలవంతంగా అదుపులోకి తీసుకుని గచ్చిబౌలికి తరలించారు. హరీష్ రావును ఎందుకు అదుపులోకి తీసుకున్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హరీష్‌రావుపై కేసు నమోదైంది. పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో గందరగోళం నెలకొంది. పోలీసులు వాహనంలోకి ఎక్కే ముందు హరీష్ రావు తీవ్రంగా ప్రతిఘటించారు. బంజారాహిల్స్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు చేరుకుంటున్నారు. హ రీశ్ రావుతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు హరీశ్ రావు అరెస్ట్ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఇంటిని పోలీసులు ధ్వంసం చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ

మిగతా 2లో..

## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

**అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు ఆదేశించిన హైకోర్టు**

హైదరాబాద్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు

మిగతా 12లో..

## తప్పులు చేస్తే ఉపేక్షించం

**యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది**
**నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం**
**జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా**
**2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం**

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్‌పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు,

మిగతా 12లో..



# సంపాదకీయం

## కాంగ్రెస్ పదేపదే ఎందుకు విఫలమవుతోంది?

సార్వత్రిక ఎన్నికల్లో వంద స్థానాలు గెలిచి ఉత్తరాధిలో కొద్దిగా పుంజుకున్నట్టు కనిపించిన కాంగ్రెస్ కు మళ్లీ దెబ్బ మీద దెబ్బ. ఎంత బలంగా జనంలోకి వెళ్లినా బీజేపీ ముందు నిలువ లేకపోతోంది. ఆ పార్టీ విజయ పరంపరను అడ్డుకోవటంలో ఘోరంగా విఫలమవుతోంది. గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మళ్లీ మళ్లీ గెలుస్తోంది. పైగా, గతంలో కంటే ఎక్కువ సీట్లు, ఓట్లు సాధిస్తోంది? ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఇందుకు మంచి ఉదాహరణలు. అంతకు ముందు మధ్యప్రదేశ్. కాంగ్రెస్ గెలుస్తుంది అనుకున్న చోటల్లా ఓటమి పాలవుతోంది. ఎక్కడ పొరపాటు జరుగుతోంది? కాంగ్రెస్ ఎప్పటికైనా అధికారం చేజిక్కించుకోగలదా? కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాజా సమావేశంలో పాల్గొన్నఅందరిలోనూ ఈ ప్రశ్నలే. వారు సాధారణ నేతలు కాదు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఈ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చను చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి ముగించారు. ఇది చాలా రొటీన్ గా జరిగేదే. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఈ కమిటీల వల్ల ఏమి జరుగుతుందుతో ఎవరికీ తెలియదు. మరోవైపు, బీజేపీ ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలతో ఎన్నికలు సదా సిద్ధంగా ఉంటుంది. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఈ కసి ఏ కోశానా కని పించదు. కనీసం ఒక ఏడాది ముందైనా మనం ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోడీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదనే విషయం ఖర్గే మాటల ద్వారా స్పష్టమవుతోంది. భారతీయ జనతా పార్టీ వద్ద ఎప్పుడూ ఒకటికి మించిన వ్యూహాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. వివిధ రూపాలలో ఉన్నఆ పార్టీ క్యాడర్ నిరంతరం ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునే పనిలో నిమగ్నమై ఉంటాయి. వీటన్నిటికి తోడు ప్రధాని మోడీ కేంద్రంగా అభివృద్ధి మంత్రాన్ని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయి స్తూనే ఉంటాయి ఆ పార్టీ శ్రేణులు. అన్నిటికి మించి పార్టీకి పుష్కలంగా నిధులున్నాయి. వెరసి, గెలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కిం చుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఇక. కాంగ్రెస్ పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఆ పార్టీ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హర్యానలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హర్యానా వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు?అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు? అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా? అదానీపై మిత్రపక్షాలలో కూడా ఏకాభిప్రాయం లేదు. కులగణన గురించి ప్రస్తావించినంత మాత్రాన సామాజిక న్యాయం కోసమే కాంగ్రెస్ పుట్టిందని జనం అనుకుంటారా? బీజేపీ దశాబ్దాలుగా ఒకే సిద్దాంతం ఆధారంగా పనిచేస్తే కాంగ్రెస్ ఒక నిర్దిష్ట సిద్దాంతాన్ని దీర్ఘకాలం కొనసాగించలేకపోతోంది. ఓటమి పాలైనపుడు ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని తగిన చర్యలు తీసుకునివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. సంస్థాగతంగా చేయాల్సిన పెను మార్పులను సూచిం చేందుకు గతంలో ఆంటోనీ, అహ్మద్ పటేల్ లాంటి వారితో కమిటీలు వేసినా వారి సూచనలు అమలు అయిన దాఖలాలు లేవు. ముఠాతత్వం, కుమ్ములాటలు కూడా ఒక కారణమని చెప్పిన ఖర్గే పార్టీ అధ్యక్ష స్థానంలో ఉండి వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారో ఎవరు చెప్పగలరు? కాంగ్రెస్‌లో యథాతథ పరిస్థితిని ఆకాంక్షించేవారే ఎక్కువ ఉండడం, సమూలంగా మార్పులు చేసేందుకు పార్టీ అగ్రనేతలు సాహసించకపోవడం వల్ల ఆ పార్టీ బీజేపీని ఢీకొనే శక్తిగా ఆవిర్భవించ గలదన్న నమ్మకాలు కలగడం లేదు. అందుకు ప్రధాన కారణం వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న పార్టీలో తుక్కూ, తుప్పూ బాగా పేరుకుపోయి ఉండడం. అంతే కాదు, ఎన్నికలు లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం చాలా స్తబ్దంగా ఉంటుంది. ఆ సమయాన్ని నిర్మాణాత్మకంగా ఉపయోగించుకున్న దాఖలాలు లేవు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నేతలు జనంలో కనపడతారు. ఎన్నికల పక్రియలో అవకతవకలు జరిగాయన్న విషయంలో కాంగ్రెస్ చూపే అధారాలను ప్రజలు విశ్వసించేలా చేయనంతవరకూ ఈవీఎంలపై ఎన్ని ఆరోపణలు చేసినా ఫలితం ఉండదు. పోలింగ్ బూత్ స్థాయి ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి అని ఖర్గే ఆలస్యంగానైనా గ్రహించారు. బీజేపీ సిద్దాంతం మంచిదా కాదా అన్నది వేరే చర్చ. ఆ పార్టీ తన సొంత ఓటు బ్యాంకు నిర్మించుకుంటూ, పెంచుకుంటూ పోతోంది. కాంగ్రెస్ పూర్తిగా బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకుపై ఆధారపడుతోంది. తన ఓటు బ్యాంకును తానే స్వంతంగా నిర్మించుకోనంతవరకూ కాంగ్రెస్ భవిష్యత్తు అగమ్యగోచరమే.

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

హామీలపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది బనాయించారు. ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే, నాపై, బీఆర్ఎస్ నాయకులపై దుర్మార్గంగా అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాగా ఏడాది పాలన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రశ్నల పరంపర



ప్రజాస్వామ్య పాలన కాదు.. రాక్షస పాలన అని ధ్వజమెత్తారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందిరమ్మ రాజ్యమా..? ఎమర్జెన్సీ పాలనా..? అని నిలదీశారు హరీశ్‌రావు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు ప్రవర్తించారు. అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్నారు. అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నావు. నీ పిట్ట బెదిరింపులకు, అక్రమ కేసులకు భయపడే వాళ్ళం కాదు. తెలంగాణ సమాజమే నీకు బుద్ధి చెబుతుంది కొనసాగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లనకు తరలిస్తున్నారు. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %-% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ శ్రీధర్

మొదటిపేజీ తరువాయి..

జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.




ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో%ొ% తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్%ొ% ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు%ొ% సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59

మొదటిపేజీ తరువాయి..

ప్రోబా-3 శాటిలైట్లతో%ొ%ఇక సూర్యుడి సీక్రెట్స్ తెలిసిపోనున్నాయివాస్తవానికి డిసెంబర్ 4 సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ



ప్రయోగాన్ని ఆ మర్నాటికి వాయిదా వేశారు. తిరిగి డిసెంబర్5న సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించింది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చేందుకు స్క్రాప్ పాలసీ

మొదటిపేజీ తరువాయి..

తగ్గినట్లు నిరూపించినా క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని మాజీ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో మెట్రో నగరాలన్నీ కాలుష్యకాసారంతో సతమతమవుతున్న వేళ హైదరాబాద్ ఆ ఊబిలో చిక్కుకోవద్దనే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రానున్న రెండేళ్లలో భాగ్యనగరంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. రవాణాశాఖను కాపాడాల్సిన అవసరం ఉంది. వాళ్ల హక్కులను, ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆనాడు 6 గ్యారంటీలకు ఆర్టీసీ కార్మికులు తమ బాధ్యతను నెరవేర్చారు. అందుకే ఈనాడు ఈ ప్రభుత్వం విజయం సాధించింది. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లో నడుస్తోంది. నగరం నిర్మానుష్యంగా మారకుండా ఉండేందుకే స్క్రాప్ పాలసీ తీసుకొచ్చాం. ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్, ట్యాక్స్ ఫ్రీ చేశామని అన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీకి మంచిరోజులు వచ్చాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆర్టీసీ, రవాణా సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మూసీ ప్రక్షాళన జరగాలంటే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 115.76 కోట్ల మంది ప్రయాణించారని తెలిపారు. దీంతో సుమారు రూ.3 వేల 902 కోట్లు ఆదా అయిందని వెల్లడించారు.




## దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia. ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

PUB/1212

**ఇ-వేలం ప్రకటన :- NED Division/SCR/ E-Auction/2022, తేది: 05-12-2024**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ డివిజన్ వారు నాందేడ్ డివిజన్‌లోని వివిధ ప్రదేశాలలో SLR/VPU, క్యాటరింగ్, పే & యూజ్ టాయిలెట్స్, అడ్వర్టైజ్‌మెంట్ మరియు పార్కింగ్ కాంట్రాక్ట్ కోసం కోసం 18 ఏళ్ల పైబడిన భారతీయ వ్యక్తులు /సంస్థల నుండి ఇ-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. వాటి వివరాలు వెబ్‌సైట్ https://www.ireps.gov.inలో తెలియజేయబడ్డాయి. వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:-

క్ర.సం. 1. **క్యాటలాగ్ నం.** NED-Parcel-32. **వేలం తేదీ: 19-12-2024. వేలం ప్రారంభ సమయం: 10:00. వేలం ముగింపు సమయం: 16:30. రిమార్కులు/వివరాలు:** 2 సంవత్సరాల కాలానికిగాను రైలు నెం. 17611/F1,F2,R1, 12788/F1,F2,R1, 17620/F1, 17621/F1, 17619/F1, 17232/F1,F2,R1, 16594/F1, 17664/F1,F2,R1, 17406/F1,R1, 17618/F1,F2,R1, 17630/F1, 17614/F1, 17648/F1,R1, 12767/F1, 22723/F1, 17662/F1,F2,R1, 12485/F1, 12072/F1, 16004/F1,F2,R1, 17254/F1 & VP in train no.12715/16లో పార్శిల్ SLRలు లీజింగ్.

క్ర.సం. 2. **క్యాటలాగ్ నం.** NED-PARKING-22-NED. **వేలం తేదీ: 20-12-2024. వేలం ప్రారంభ సమయం: 10:00. వేలం ముగింపు సమయం: 11:30. రిమార్కులు/వివరాలు:** 3 సంవత్సరాల కాలానికి లాసుర్, నాగర్‌సోల్, బాస్మత్, సహస్రకుండ్, పూర్ణ, భోకర్ & రోటేగావ్ రైల్వే స్టేషన్లలో పార్కింగ్ కాంట్రాక్టులు.

క్ర.సం. 3. **క్యాటలాగ్ నం.** NED-ADVT-21-NED. **వేలం తేదీ: 20-12-2024. వేలం ప్రారంభ సమయం: 10:00. వేలం ముగింపు సమయం: 12:20. రిమార్కులు/వివరాలు:** 3 సంవత్సరాల కాలానికి గాను రైలు నెం.12753/54 (1 rake), 22723/24 (1 rake), 12767/68/17619/20/21/22 (1 rake), 17614/13 (2 rakes), 22709/10 (1 rake), 12715/16 (4 rakes) & 17630/29 (2 rakes) ఎక్స్‌టీరియర్ సర్ఫేస్ ఫుల్ ఫేస్‌పై వినైల్ వ్రాపింగ్ ద్వారా ప్రకటనలు.

3 సంవత్సరాల కాలానికి 00H క్లస్టర్-I, III & IV RDN క్లస్టర్-II & III కోసం హోర్డింగ్‌ల ద్వారా ప్రకటన.

క్ర.సం. 4. **క్యాటలాగ్ నం.** NED-CATERING-12-NED. **వేలం తేదీ: 19-12-2024. వేలం ప్రారంభ సమయం: 12:00. వేలం ముగింపు సమయం: 15:50. రిమార్కులు/వివరాలు:**
**GMU టీ స్టాల్ కాంట్రాక్ట్**
05 సంవత్సరాల కాలానికి బోల్దా(62), కరంజ్‌గావ్ (54), కోడి(59), దౌల్తాబాద్ (57), బోధాడి బుజుర్గ్ (50), సతునా(60) & పర్సోడా (55)
**SMU - టీ స్టాల్ కాంట్రాక్ట్**
05 సంవత్సరాల కాలానికి పింగళి(36), కర్మద్(31), చౌండి(37), లింబగాన్(18), కన్వర్‌గోన్(30), పెర్గావ్(24), బార్సిటాక్లి(20), నందాపూర్(26), ముగత్(16), రంజని(38), చుడావా(17), హద్గావ్(28), హింగోలి(32) సహస్రకుండ్(25)

క్ర.సం. 5. **క్యాటలాగ్ నం.** NED-PnU-22-NED. **వేలం తేదీ: 20-12-2024. వేలం ప్రారంభ సమయం: 11:30. వేలం ముగింపు సమయం: 12:40. రిమార్కులు/వివరాలు:** 3 సంవత్సరాల కాలానికిగాను హిమాయత్‌నగర్, రోటేగావ్, కిన్వట్ & హింగోలి రైల్వే స్టేషన్లలో పే & యూజ్ టాయిలెట్ల కాంట్రాక్ట్. నాందేడ్ (పిఎఫ్-1) రైల్వే స్టేషన్‌లో 05 సంవత్సరాల కాలానికి **ఏసి వెయిటింగ్ హాల్** కాంట్రాక్ట్.

ఆసక్తి ఉన్న పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించి, ఇ-వేలం నోటీసు గురించి మరిన్ని వివరాలు మరియు సంబంధిత సమాచారం కోసం పైన పేర్కొన్న విధంగా వెబ్‌సైట్‌ని సందర్శించండి.
మరిన్ని వివరాల కోసం, దయచేసి దిగువ సంతకందారు వారి సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, నాందేడ్ డివిజన్, నాందేడ్-431605ని ఏదైనా పని దినం 10:00 గంటల నుండి 17.00 గంటల మధ్య సంప్రదించండి.

A1552 **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/నాందేడ్**



## దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

PUB/1211

**టెండరు ప్రకటన**

భారత రాష్ట్రపతి తరపున, **సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ / నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్** వారు **ఇ - టెండరింగ్** ద్వారా కింది పనుల కోసం **26-12-2024 15:00 గంటల వరకు** ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**టెండర్ తేదీ : 05-12-2024**

క్ర.సం.:1. **టెండర్ నం.:** N-SG-36-/2024-25-ZT1-32 తేది 05-12-2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో 12 నెలల పాటు DSTE/NED @ NED విభాగంలో (NED PMKT) టెలికాం నిర్వహణ ఆస్తులకు మరమ్మతులు చేయడం. **సుమారు విలువ** (రూ) 12,49,270/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 25,000/- **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు, **టెండర్ ఫారం ఖరీదు (రూ.):** నిల్

క్ర.సం.: 2. **టెండర్ నం.:** N-SG-36-/2024-25-ZT2-33 తేది 05-12-2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో 12 నెలల పాటు DSTE/NED @ PBN-PRLI, LBG-MVO and PAU-MRV NED టెలికాం నిర్వహణ ఆస్తులకు మరమ్మతులు చేయడం. **సుమారు విలువ** (రూ) 10,95,060/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 21,900/- **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు, **టెండర్ ఫారం ఖరీదు (రూ.):** నిల్

క్ర.సం.: 3. **టెండర్ నం.:** N-SG-36-/2024-25-ZT3-34 తేది 05-12-2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో 12 నెలల పాటు ADSTE/NED @ AK section (MRV-AK) టెలికాం నిర్వహణ ఆస్తులకు మరమ్మతులు చేయడం. **సుమారు విలువ** (రూ) 11,04,460/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 22,900/- **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు, **టెండర్ ఫారం ఖరీదు (రూ.):** నిల్

క్ర.సం.: 4. **టెండర్ నం.:** N-SG-36-/2024-25-ZT4-35 తేది 05-12-2024 **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లో 12 నెలల పాటు ADSTE/AWB @ JALNA section (ANK-MVO) టెలికాం నిర్వహణ ఆస్తులకు మరమ్మతులు చేయడం. **సుమారు విలువ** (రూ) 11,39,020/- **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ):** 22,800/- **పూర్తిచేయు వ్యవధి:** 12 నెలలు, **టెండర్ ఫారం ఖరీదు (రూ.):** నిల్

పైన పేర్కొన్న **టెండర్ 26-12-2024న 15:00 గం॥లకు ముగుస్తుంది**

**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్**



**No. NW/148/WIII/Tender Notice/2024-25, Dated : 04-12-2024.**

PUB/1210

టెండరు వివరాలు ఇప్పటికే www.ireps.gov.inపై అప్‌లోడ్ చేయడం జరిగింది.

క్ర.సం.: 1. **టెండర్ నం.: T-2024-25-1-067 అథారిటీ:** Co-Ord **టెండర్ విలువ రూ:** 68,29,214.38. **ధరావత్తు సొమ్ము రూ:** 1,36,600.00 **పూర్తిచేయు వ్యవధి:** పన్నెండు నెలలు.
**పని యొక్క వివరణ: SWI** -లాల్వాడి పిట్ లైన్, నాందేడ్ వద్ద LHB కోచ్‌ల నిర్వహణ కోసం - 750 V సబ్‌స్టేషన్. **SWII** - నాందేడ్ డివిజన్‌లోని ఆదిలాబాద్ పిట్ లైన్ వద్ద LHB కోచ్‌ల నిర్వహణ కోసం 750 V సబ్ స్టేషన్ కోసం ప్రతిపాదన. **SWIII -** నాందేడ్ డివిజన్‌లోని 05 ఆసుపత్రులలో దివ్యాంగుల సౌకర్యార్థం టాయిలెట్, ర్యాంప్, త్రాగునీటి సౌకర్యాలు, అందుబాటులో ఉండే కారిడార్లు మొదలైన సౌకర్యాల ఏర్పాటు. **టెండర్ ఫారమ్ ధర రూ. :** 0.

క్ర.సం.: 2. **టెండర్ నం.: T-2024-25-1-068 అథారిటీ:** Co-Ord **టెండర్ విలువ రూ:** 85,76,884.57. **ధరావత్తు సొమ్ము రూ:** 1,71,500.00 **పూర్తిచేయు వ్యవధి:** పన్నెండు నెలలు.
**పని యొక్క వివరణ:** నాందేడ్ డివిజన్‌లోని వివిధ బుకింగ్, పార్శిల్, గూడ్స్ %డ ూా% కార్యాలయాల వద్ద టాయిలెట్లు / వాష్‌రూమ్‌ల ఏర్పాటు. **టెండర్ ఫారమ్ ధర రూ. :** 0.

క్ర.సం.: 1. **టెండర్ నం.:** T-2024-25-1-067 T-202425-1-068 **పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చవుతుంది):** ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా).

పైన పేర్కొన్న **టెండర్ 30-12-2024న 15:00 గం॥లకు ముగుస్తుంది**

A1550 **సీనియర్ డివిజనల్ ఇంజనీర్/ కో-ఆర్డినేషన్/నాందేడ్**

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

## అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యాన్ని పట్టుకున్న ఎస్ ఐ కమలాకర్

సిర్పూర్ టి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 6.
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. శ్రీ .డీ.వీ. శ్రీనివాసరావు ఐ.పి.ఎస్, అదేశాల మేరకు, గురువారం తెల్లవారుజామున సిర్పూర్ (టి) పోలీసు స్టేషను పరిధిలోని




హుడ్కులి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సిర్పూర్(టి) నుండి మహారాష్ట్ర వైపు బొలెరో వ్యాన్ లో సుమారు 30 క్వింటాళ్ళ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు. ఎస్.ఐ కమలాకర్ తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యం విలువ సుమారు 1 లక్ష 8 వేలు ఉంటుందని అన్నారు.హుడ్కులి గ్రామానికి చెందిన కిర్మరే తరుణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## సిర్పూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

సిర్పూర్ టి (ప్రజా జ్యోతి) డిసెంబర్ 6:
కొమ్రం%శీ% భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని సిర్పూర్ టి మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన వైఫల్యాన్ని ఎండగడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం.



అధికారంలోకి వచ్చి యేడాది కాలం గడుస్తున్న రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నదని మియోజక వర్గ ప్రజలకు తెలియపరచడానికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. 6 అబద్ధాలు 66 మోసాలపై సిర్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## భీమన్న దేవాలయం వద్ద చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మాజీ సర్పంచ్ డోలె సురేష్

బెల్లంపల్లి, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):
బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామపంచాయతీ లోని భీమన్న దేవాలయం వద్ద ఉన్న





రెండు పెద్ద వేప చెట్లను, నరికిన, నరకడానికి కారణమైన మొత్తం ముగ్గురిపై తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ డోలే సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దేవాలయం వద్ద ఉన్నటువంటి చెట్లను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ కోరారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ టీచర్ మృతి

బెల్లంపల్లి, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూరు మండలం కిష్టంపేట




గ్రామంలో అంగన్వాడీ టీచర్ శాంత అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న సిడిపిఓస్వరూపారాణి, ఐసిడిఎస్ ఉద్యోగులు, తాండూర్ సెక్టార్ సూపర్వైజర్ స్వరూప, సిఐటియు నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియ ఖర్చులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేలు అందజేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.ఈపార్థిక దేహాన్ని సందర్శించిన ఐ.సి.డి.ఎస్ ఉద్యోగులు మరియు సిఐటియు నాయకులు తాండూర్ సెక్టరు సూపర్వైజారు స్వరూప,మాదారం సూపర్వైజర్ రమాదేవి, సూపర్వైజర్ మమత, సిఐటియు జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ, దాగం రాజారాం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్ సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి,సత్యవతి, విజయలక్ష్మి,లీల రాణి, తిరుమలేశ్వరి,విజయలక్ష్మి, విజయ,లీల, లక్ష్మి, మరియు సిఐటియు నాయకులు ఉన్నారు.

# ప్రపంచ మృతిక (నేల / భూమి) దినోత్సవం

బెల్లంపల్లి, డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో కొత్తపల్లి రైతు వేదిక లలో ప్రపంచ మృత్తిక (నేల)



దినోత్సవం సందర్భంగా వ్యవసాయ అధికారి కే సుష్మ మాట్లాడుతూ రైతులు ముఖ్యంగా రైతులు ముఖ్యంగా నేలను సంరక్షించుటలో భాగంగా రసాయినికఏరువుల వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు, పల్లిపెసర, జీలుగ విత్తనాలు వేసి పంట సారవంతము కాపాడుటమే ఉత్పత్తిని కూడా రెట్టింపు అవుతుందిని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల సేంద్రియ కర్బనం పెరుగుకుంది,సహజ సూక్షం జీవుల సంక్ష అధిక రసాయిన ఎరువులు ఆ పురుగుమందల వాడకంలానే నేలరాములు నష్టపోతున్నాయి. జీవకార్మీక వ్యవసాయ పద్ధతులు అందుబాటులోకి రావాలి,వేసవి దున్నే విధానం అనగా వాలుకు అడ్డంగా దున్నడం వల్ల భూమి కోతను నివారించవచ్చు ..



కర్బన పదార్థాలు %డ% నేల పొరలను కాపాడవచ్చు , మట్టి పరీక్ష ద్వారా రైతులు భూమిలో ఏం ఏం పోషకులు ఉన్నాయి, ఏ పోషకం మత వాడాలో,మట్టి పరిక్షా ద్వారా తెలుసుకువచ్చును, ప్రతి ఒక రైతు మట్టిని పరిస్థితి తగిన పద్ధతిలో సురక్షించాలి, నీల మన సంపద దాన్ని కాపాడమే మన భవిష్యత్తు భద్రత అని వివరించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సుస్మా, యు శంకర్, ధనలక్ష్మి, వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

ముధోల్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):
మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్



రాజన్న,ఏఎంసి వైస్ చైర్మన్ ఫారూఖ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మరియు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, కో అప్షన్ మెంబర్ గజనన్,పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీలు రైతు రుణమాఫీ ఎల్పీజీ పై 500 సబ్సిడీ రైతులకు వడ్ల పైన బోనస్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ, బీ ఆర్ఎస్ పార్టీల వాళ్లు విమర్శించడం సరికాదన్నారు. బీజేపీ వాళ్లను అభివృద్ధి చేయటం చేత కాక ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అనేక కార్యక్రమాలు సీఎం రిలీఫ్ ఫండ్,అభివృద్ధి ప్రొసీడింగ్ కాపీలు,నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు అందిస్తుంటే చూడబుద్ధిగాక విమర్శిస్తున్నారు.ఇది సరైన పద్ధతి కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.గతంలో మాజీ ఎమ్మెల్యే వద్ద పదవులు అనుభవించి స్వార్థం కోసం వేరే పార్టీలో చేరి మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఖబర్దర్ అని అన్నారు.

## మహాలక్ష్మీ పథకంతో లబ్దపొందుతున్న మహిళామణులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్5 ,( ప్రజాజ్యోతి ).
మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో మహిళలు ఎంతగానో లబ్ది పొందుతున్నారని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక టీజీఎస్ఆర్టిసి బస్టాండ్ లో మహాలక్ష్మి ఉచిత బస్సు



పథకం అమలుపరచి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సమావేశం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు డిపో పరిధిలో 11.54 కోట్ల మంది ప్రయాణికులు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. దీని ద్వారా డిపోకు 63 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అన్నారు. ఉచిత బస్సు పథకం ను ఉపయోగించుకుంటూ మహిళలు దూరప్రాంతాలకు వెళ్లి విద్య, వైద్యం వంటి మెరుగైన సేవలను పొందగలుగుతున్నారు అని తెలిపారు. ఇటువంటి పథకాల ద్వారా మహిళ సాధికరిత సాధించవచ్చు అన్నారు. మహిళలు మరింత మెరుగ్గా ఈ పథకాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు చేసే మార్గాల్లో రద్దీకి తగ్గట్లు బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.
మహిళలతో కలెక్టర్ ముచ్చటించి ఉచిత బస్సు పథకం గురించి



వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలందరూ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యాన్ని పాటించాలని, మరుగుదొడ్లు, బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ఆర్టిసి అదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) ప్రణీత్ కుమార్, నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, తహసిల్దార్ రాజు, ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీసు సిబ్బందికి పూర్తి శిక్షణను అందించాలి

### జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.. ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ
### రిసెప్షన్, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని వేళల పరిశీలన
### రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి
### పోలీస్ స్టేషన్ వచ్చే అభ్యర్థుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, త్వరితగతిన పరిష్కరిస్తూ ఉం డాలి

ఆదిలాబాద్ బ్యూరో 5,( ప్రజా జ్యోతి)
కొత్తగా విధుల్లో చేరిన పోలీసు సిబ్బందికి పూర్తి శిక్షణను అం దించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆ లం ఆదేశించారు. గురువారం ఆయన



ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఆకస్మికంగా త నిఖీ చేశారు. ఆదిలాబాద్ జి ల్లాకు వచ్చిన నూతన పోలీసు కానిస్టేబుల్ అన్ని పోలీస్ స్టేష న్ లో విధులను నిర్వర్తించడం జరుగుతుందని, వీరందరికీ పోలీస్ స్టేషన్ విధులపై పోలీస్ స్టే షన్ నిర్వహణపై పూర్తి అవగా హన కల్పిస్తూ విధులను సక్ర మంగా నిర్వర్తించే విధంగా చూ డాలని అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా గురు వారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలిం చారు. మొదటగా రిసెప్షన్ సెం టర్ ను పోలీస్ స్టేషన్ ఆవరణ ను పరిశీలించి పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధి తులకు సరైన సమయంలో న్యాయం చేకూరే విధంగా సం బంధిత అధికారులను కేటాయి స్తూ సమస్యను పరిష్కరించే వి ధంగా కృషి చేయాలని సూచిం చారు. ఎలాంటి నిష్పక్షపాతం లేకుండా ప్రజలకు న్యాయం చే కూరే విధంగా ఉండాలని




సూ చించారు. పోలీస్ స్టేషన్ పరిధి లోని నిరంతరం గస్తీ నిర్వహి స్తూ ఎలాంటి అసాంఘిక సం ఘటన చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించే విధంగా ఉం డాల ని సూచించారు. నూతన సి బ్బందికి పోలీస్ స్టేషన్ పని తీ రు నిర్వహణ సైబర్ క్రైమ్,సిటీ ఎన్ఎస్, సాంకేతిక పరిజ్ఞానం పై, సిసిటీవీల నిర్వహణపై, పా త నేరస్తుల కదలికలపై, పూర్తి అవగాహన కల్పించాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సై తి రుపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలకు ప్రత్యేక నిధులు

### ముఖ్యమంత్రి ప్రకటన పై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి):
వెనుకబడిన అభివృద్ధికి దూ రంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి



ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి నాయకత్వంలో రా ష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ఏజెన్సీ గ్రామాల్లో రహదారు లు, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రై న్లు, ఇతర మౌలిక వసతులు కల్పనకు ప్రతిపాదనలు పంపా లని ముఖ్యమంత్రి కార్యాల యం కోరినట్టు బోథ్ నియోజక వర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తె లిపారు. ఐటీడీఏల బలోపేతం లో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు ఆదివాసి గిరిజన ప్రజలకు సకల సౌక ర్యాలు కల్పించే విధంగా, సం క్షేమ పథకాలు అట్టడుగు స్థా యిలో వారికి చేరే విధంగా ఏజె న్సీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణం ఉంటుం దని, సంస్కృతి, సాంప్రదాయా లు కాపాడే విధంగా, జీవన ప్రమాణాలను పెంపొందించ డం కోసం అన్ని రకాల చర్యలు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, ఇచ్చోడ వ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్మ న్ సత్యవతి కోటేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిముద్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, ఎస్సీ సెల్ ని యోజకవర్గ అధ్యక్షులు కొత్తూ రు లక్ష్మణ్, మైనార్టీ సెల్ నియో జకవర్గం అధ్యక్షులు ముస్తఫా, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు బద్దం పోతారె డ్డి పలు మండలాల అధ్యక్షు లు, ముఖ్య కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి లేక ఉన్న ఊరుని విడిచి పట్టణాల ప్రయాణమా ?

### ఉన్నత చదువులు చదివి ఉన్న ఊరిలో ఉపాధి ఉద్యోగం లేక పట్టణాలపై ఆధారపడ్డ పల్లె వాసులు

కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 ప్రజా జ్యోతి :
పచ్చని అడవులతో ప్రకృతి రమణీయమైన ప్రాంతం కొమరం భీమ్ జిల్లా నాడు ఈ ప్రాంతంలో ఉపాధి ఉద్యోగులతో కళకళలాడిన ప్రాంతం నేడు ఉపాధి దొరకక పల్లె నుండి పట్టణానికి వలస వెళ్లాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రంలో పరిశ్రమలు ఏ ఒక్క పరిశ్రమ లేక ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఉన్నత చదువులు చదివి ఉన్న ప్రాంతంలో ఉపాధి దొరకకపోవడంతో ఉద్యోగాల కోసం సిటీ పెద్దపెద్ద పట్టణాలకు వెళ్లాల్సిందే నాడు ఈ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీలు సోమేశ్వర సిమెంట్ ఫ్యాక్టరీ అయితేనేమి సిమెంట్ ఫ్రాక్టీలతో విరిజల్లిన ప్రాంతం నేడు ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క పెద్ద పరిశ్రమ లేక ఉపాధి కోల్పోతున్న వైనం నేటి పాలకులు ఇట్టి వాటి మీద దృష్టి పెట్టకపోవడం ఏ ఒక్క పరిశ్రమను పూర్తి స్థాయిలో ప్రారంభించకపోవడం ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది పరిశ్రమల పేరుతో భూములను పేద ప్రజల రైతుల దగ్గర నుండి తీసుకోవడమే తప్ప ఏ ఒక్క పరిశ్రమను స్థాపించిన సందర్భాలు లేకపాయే నూతన ప్రభుత్వం ఆసిఫాబాద్ ప్రాంతంలో పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బియ్యం పక్కదారి పట్టిస్తున్న రేషన్ డీలర్లు

### రేషన్ డీలర్ పై కేసు నమోదు

సిర్పూర్ టి(ప్రజా జ్యోతి) డిసెంబర్ 6:
సిర్పూర్ మండలకేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన రేషన్ డీలర్ షాప్ డీలర్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు డి.టి లు రాజ్ కుమార్,



శ్రీనివాసు లు విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. సిర్పూర్ టి మండలం లోని స్థానిక రేషన్ షాప్ నెం:2410001 ను తనిఖీ చేయడం జరిగింది.షాప్ లోని భౌతిక నిల్వలను తనిఖీ చేయగా 4.32 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉన్నాయి.ఇట్టి బియ్యం ను సీజ్ చేయడం జరిగింది.సదరు డీలర్ చంద్ర శేఖర్ పై 6-%ూ% కేసు నమోదు చేసి,తదుపరి చర్యలకై పై అధికారులకు నివేదిక సమర్పించడం జరిగింది. బియ్యం పంపిణీ లో అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం

భీమిని డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి )
భీమిని మండలం లోని రైతు వేదికలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా గురువారం రైతులతో నేల యొక్క ప్రాముఖ్యతను అలాగే రైతులు



నేలను కాపాడుకోవడానికి పాంటించవలసిన చర్యల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్య క్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా నేలను కాపాడుకోవాలి అని నేల సారవంతమైతేనే పంటలు బాగపండుతాయి అని నేల ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిమిద ఉంది అని తెలిపారు భూమి బంగారము అయితే పంటలు బంగారంగా పండుతాయి అని వివరించారు... ప్రతిరైతు కూడా మట్టిపరిక్షలు చేసుకోవాల్సిందిగా కోరారు ఈ యొక్క కార్యక్రమంలో పలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వినతి

ముధోల్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):
తానూర్ మండల కేంద్రంలో అంబులెన్స్ మరియు షెడ్ కూడా ఏర్పాటు




చేయాలని మండలం లోని ఝరి బి గ్రామ పంచాయితీ ప్రజలు. మండలంలోని ప్రజలు తాసిల్దార్ గారికి కోరారు.ఈ మేరకు వారు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లింగమూర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో. ఉమ్రి కే మాజీ సర్పంచ్.మారుతి పటేల్, ఝరి బి గ్రామమాజీ ఉప సర్పంచ్ జె.రాములు గైక్వాడ్ సాయినాథ్,ఝరి, శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా మహమ్మద్

నార్నూర్ డిసెంబర్ 05(ప్రజా జ్యోతి ):
తెలంగాణ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఎన్నికయ్యారు. ఆన్లైన్ ఓటింగ్ ద్వారా జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యువజన కాంగ్రెస్ లో చురుగ్గా పాల్గొన్నారు. అధికారంలో లేనప్పటికి పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాల్లో పాల్గొనేవారు. మండల ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా అయనను పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు.



## ఇటిక్యాల మండల వైస్ ప్రెసిడెంట్ గా విజయం సాధించిన కె.విజయ్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05:



అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల యువజన కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా విజయం సాధించిన కె. విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ముఖ్య పాత్ర పోషించినటువంటి ఎస్ ఎ.సంపత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ ప్రోత్సాహంతో విజయం సాధించడం జరిగినది. మరియు స్పెషల్ గా రాష్ట్ర యువ నాయకుడు అలంపూర్ యువ నాయకులు కేఎంఎస్.శ్రావణ్ కుమార్ రాయల్ కి ప్రత్యేకంగా ధన్యవాదములు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. మమ్మల్ని నమ్మి కాంగ్రెస్ పార్టీ నుండి మండల స్థాయిలో అవకాశం కలిపించి గెలిపించిన రాష్ట్ర యువ నాయకులు కే ఎం ఎస్,శ్రావణ్ కుమార్ రాయల్ మరియు నాకు ఓటు ఇటిక్యాల మండల యూత్ కి నా ధన్యవాదములు తెలుపుతున్నాము.

## స్వయంభూ శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేకం, ధ్వజస్తంభ,విగ్రహ ప్రతిష్ట హెూమాలు

గద్వాల డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాకుంభాభిషేకం,ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టలు





ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రాలయం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి చేతులమీదుగా మహా కుంభాభిషేకం ప్రతిష్టలు నిర్వహించారు.శ్రీ సీతా రామ, లక్ష్మణ,ఆంజనేయ,భీమా మధ్వా చార్యుల,ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరిగాయి.అనంతరం స్వామీజీ శ్రీ మూలరాముల సంస్థాన పూజ నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు.ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు భీమసేన చారి,రమేషాచారి, మధుసూదనా చారి, రామాచారి,సోన్ని,వాసుదేవా చారి,ప్రద్యుమ్న,అజిత్,ప్రదీప్, ప్రసన్న,నరేష్,ప్రాణేష్,రవి ఆధ్వర్యంలో హెూమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్రదాస్,అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు,ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ,ఈవో పురంధర్, పట్వారి అరవిందరావు,గట్టు తిమ్మప్ప,నందినీ ప్రకాష్ రావు, ప్రభాకర్,గడ్డం కృష్ణారెడ్డి, సీతారామరెడ్డి,రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిక్ స్పోర్ట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సంకాపురం రాముడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 05:

అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రంలో నూతన



యూనిక్ స్పోర్ట్స్ షాప్ ప్రారంభోత్సవానికి జడి దొడ్డి గ్రామానికి చెందిన అశోక్ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజా మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. తదుపరి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అనాధ పిల్లలకు గొల్ల కురుమ సంఘంచేయూత

కల్వకుర్తి డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మున్సిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ నార్లకట్ల శేఖర్ యాదవ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అతని భార్య కూడా మూడు సంవత్సరాల క్రితం మరణించడంతో వారి పిల్లలుఅనాధలైయ్యారు. విషయం తెలుసుకున్న గొల్ల కురుమ సంఘ%శీ% నాయకులు నార్లకట్ల శేఖర్ పిల్లలకు ధైర్యం చెప్పి సంఘం తరుపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సంఘ%శీ% ఆధ్వర్యంలో పిల్లలకు 50,000/- వేల రూపాయల చెక్కుతో పాటు 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం నాయకులు తిరుపతయ్య,కృష్ణయ్య, పర్వతాలు,మల్లేష్,రుక్కయ్య రమేష్,సంతు,సత్యం,కొండల్ తదితరులు ఉన్నారు..



## పిడుగుపాటుకు గేదె మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్05: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు గ్రామ శివారులోని రైతు వెంకటయ్య పొలం దగ్గర పిడుగుపడి గేదె మృతి చెందింది. గేదె విలువ 60 నుంచి 70 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. గేదెలు సాకు కొన్ని కుటుంబం పోషించేవాడు కావున ప్రభుత్వ స్పందించి రైతును ఆదుకోవాలని గ్రామ రైతులు



కోరారు. గేదె చనిపోవడంతో రైతు దుఃఖంతో ఆవేదన చెందాడు.

## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామలలో విధిగా పర్యటించాలి**

**నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్05:

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఉదయం వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ నిర్వహించారు. వారికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ అన్ని నీట్ గా క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై





ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని,ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్ర శేఖర్,ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్05:

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ సునీత ప్రకటనలో తెలిపారు. నారాయణపేట కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో ఫిజిక్స్, మాథ్స్, ఇంగ్లీషు బోధించేందుకు బీఈడీ,సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చ్ వరకు అతిధి ఆధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాల దరఖాస్తులు అందించాలని... పూర్తి వివరాలకై సెల్ నెంబర్ 944 12800 32కు సంప్రదించాలని కోరారు.

## 6 గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి

### రేవంత్ రెడ్డి సర్కార్ పై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి నాయకులు

కల్వకుర్తి, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)

6 గ్యారంటీల అమల్లో చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి అన్నారు. గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే.. ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటోంది. వంద రోజుల్లో గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేశాం. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలి. నరేంద్ర మోదీ పదేళ్ల పాలనపై చర్చించాలని రేవంత్ రెడ్డి అంటున్నరు. ఈ విషయంపై ఎక్కడైనా చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తాం. కాంగ్రెస్ హామీలు-వైఫల్యాలపై ఇవాళ్టి నుంచి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఛార్జ్ షీట్ విడుదల చేస్తామన్నారుప్రజాక్షేత్రంలో రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతాం. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మూటగట్టుకున్న పాపాలను.. కాంగ్రెస్ సర్కారు కేవలం ఒక్క ఏడాదిలోనే మూట కట్టుకున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన గడిచినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లిస్తోంది. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం వంద రోజుల్లో6 గ్యారంటీలు పూర్తిచేస్తామని, సంవత్సర కాలంలో హామీలు అమలు చేస్తామని



చెప్పింది. కాని, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేదు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజలకు వివరిస్తామన్నారు ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ ,మాజీ జడ్పీటీసీ కండె హరి ప్రసాద్, తాలూకా లోని ముఖ్యమైన నాయకులు గోరటి నరసింహ, బండల రామచంద్రారెడ్డి, దండు శ్రీనివాసులు, పెద్దయ్య యాదవ్, బోడ నరసింహ, సురేందర్ గౌడ్, శ్రీకాంత్ సింగ్, మన్య నాయక్, బాలస్వామి, అమన్ గల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే పభుత్వ ధ్యేయం

జడ్చర్ల డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం నవాబుపేట మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా హరలింగం,వైస్ చైర్మన్ గా తుల్సిరామ్ నాయక్ లతో పాటు మరో 14 మంది డైరెక్టర్లు గా ప్రమాణస్వీకారం చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారు తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని 31,544 మంది రైతులకు మొత్తంగా 250 కోట్ల వరకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. కొల్లూరును మండలం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరానని,తప్పకుండా రాబోయే రోజుల్లో కొల్లూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 153 కోట్ల నిధులను తీసుకొచ్చానని ఎమ్మెల్యే వెల్లడించారు. నవాబ్ పేట మండల కేంద్రంలో 6 ఎకరాల భూమిని కేటాయిస్తే మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగారావు, ఖాజా మహేఖ్, ఎన్ పి వెంకటేష్, దుశ్యంత్ రెడ్డి,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## లెక్చరర్ ఉద్యోగం సాధించిన స్కూల్ అసిస్టెంట్

కల్వకుర్తి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):

మండలంలోని లింగసాని పల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ ఇటీవల టీఎస్పీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ తెలుగు విభాగంలో ఉద్యోగం



సాధించాడు. గురువారం పాఠశాలప్రధానోపాధ్యాయుడు నెహ్రూ ప్రసాద్ ఆధ్వర్యంలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన మహేష్ ను పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మట్ట భరత్ గౌడ్

కల్వకుర్తి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)

వెల్దండ మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన మట్ట భరత్ గౌడ్ ఎన్నికయ్యారు. సందర్భంగా ఇటీవలే యూత్ కాంగ్రెస్ కు ఎన్నికలు జరగగా ఆ ఎన్నికలలో మట్ట



భరత్ గౌడు కు 486ఓట్లు రాగ, రాత్లావత్ మహేష్ కు 60 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ఏకుల పరమేశ్ కు 26 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా మహేష్, కార్యదర్శిగా ఏ కుల పరమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు మాకుఈ అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా ఆర్ సి ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం వేడుక

కల్వకుర్తి,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తినియోజకవర్గ పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఘనంగా ఆర్ సి ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,తోపాటు టిపిసిసి సభ్యులు మైసగండి శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,



ఆర్సి కన్వెన్షన్ హాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అవకాశాలను అందిపుచ్చుకొని స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. అంతకంటే ముందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిథులకు ఆర్సీ కన్వెన్షన్ యజమాని రామచంద్రయ్యలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, ఆమనగల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ డైరెక్టర్ ఎండి అజీమ్, మాజీ ఎంపీపీ రఘురాం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిడ్, కృష్ణ, నరసింహ, యాదగిరి, వెల్జాల్, మాజీ ఉప సర్పంచ్ అజిత్, లోకం శేఖర్, నరసింహ, యాదయ్య,రవీందర్, వెంకటయ్య, సురేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

### ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శశికుమార్ గౌడ్...

కల్వకుర్తి డిసెంబర్ 5( ప్రజా జ్యోతి):

నాగర్ కర్నూల్ జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శశికుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ నాయక్ ను ప్రైవేట్ ఆసుపత్రుల బాధితుల సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు శశికుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న అవకతవకలపై కలెక్టర్ కు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాదగోని నాగార్జునగౌడ్,సత్యం తదితరులు ఉన్నారు..

# సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి



**మరిపెడ,డిసెంబర్05(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మరిపెడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిని విజయ,మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి అన్నారు.గురువారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని విద్యాశాఖ అధికారి మండల స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుల తో కలిసి సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో7,8తేదీలలో కబడ్డీ,కోకో,వాలీబాల్,అథ్లెటిక్స్ క్రీడలునిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో 10,11,12తేదీలలో ఆటల పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోజే.రాజకుమారి,జి.రమాదేవి పి.శ్రీకాంత్,రవి,రవీందర్,శ్రీహరి,బి.స్వప్న బి.శ్రీలత, జ్యోతి, కే.రాంబాబు, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా జరుపుల విజయ్ నాయక్



**మరిపెడ, డిసెంబర్05(ప్రజాజ్యోతి)** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నిక ల్లో బుధవారం వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా ఉపా ధ్యక్షుడిగా మరిపెడ మండలం వీరారం బాల్య తండా గ్రామం జరు పుల తండా కు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు జరుపుల విజయ్ నాయక్ గెలుపు పొందినట్లు తెలిపారు.విజయ్ నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క యువ ఓటర్లకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న,అ దేవిధంగా జిల్లా స్థాయిలో,అసెంబ్లీ స్థాయిలో,మండల స్థాయిలో వివిధ స్థానాల్లో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతున్న, అదేవిధంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించాలని వారికి నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు.వారి ఆదేశానుసారం నీబద్ధత తో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథ కాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ రాష్ట్ర, జిల్లా,మండల నా యకుల సహకారంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి పాటుపడతానని తెలుపుతున్న ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపినారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం

**రైతు బంధు జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి.రమణారెడ్డి**



**జనగామ,నేడున్యూస్:** మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, పాడి కౌశిక్ రెడ్డి,మరి కొంతమంది ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని జనగామ రైతు బందు జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి.రమణారెడ్డి అన్నారు,గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో అరెస్ట్ లకు నిరసనగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో అయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీ కో ఆప్షన్ షబ్బీర్,నాయకులు బోడిగం గోవర్ధన్ రెడ్డి,గర్నపల్లి మల్లయ్య, మీస శ్రీనివాస్,యాదగిరి, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.సి.ఎస్. చైర్మన్ రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**రాయపర్తి ,డిసెంబర్ 5 ,ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటమ్మ ఇటీవల మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు బసబోయిన సుధాకర్, సంకినేని ఎల్ల స్వామి చందు రాము పోలేపాక బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ రూట్లలో బస్సులసంఖ్య పెంచాలి




**తొర్రూరు, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన రద్దీ రూట్స్ లో ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాలకు అనుమతినిచ్చి మరోవైపు 3000 బస్సులను రద్దు చేయడం సరికాదని అన్నారు. రద్దీరుట్లలో ప్రయాణికులు అనేక కష్టాలు పడుతున్నారని వారి బాధలను ప్రభుత్వం పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన కొత్త బస్సులను ఆ రూట్లలో వేయాలని రవి డిమాండ్ చేశారు. తొర్రూరు డిపోకు ఇంకా 25 బస్సులు అదనంగా వెంటనే తెప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 9న బస్సు భవన్ ముందు ధర్నా పెద్ద ఎత్తున చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజ లు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని ఆయన కోరారు.గ్రామీణ ప్రాంతాల నుండి చదువుల కోసం విద్యార్థులకు వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలకు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సౌకర్యార్థం అదనపు బస్సులు పెంచకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య ,చింతా నవీన్ టియుసిఐ నాయకులు మురళి ,మల్లేశం, ప్రయాణికులు వీరేష్, రాము ,రవీందర్, లక్ష్మి ,వీరమ్మ, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది వైఫల్యాలపై బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ



**తొర్రూరు, డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి )** పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ,ఈ ఏడాది కాలంలో వారు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆరోపించారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై గురువారం బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్దత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో100 పడకల పెంపుదల వంటి అంశాల్లో మోసం,నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయితీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం శోచనీయమన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు నియంత్రృత్వ పాలనపై విసుగు చెందిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం కల్పించారు అని,కేవలం ఏడాదికే ప్రజల విశ్వాసం కోల్పోవడం వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. పాలకుర్తి ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరు కొనసాగిస్తుందని, హామీల అమలు పై ప్రజలను భాగస్వాములను చేసి ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో బీజే పీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, కాగు నవీన్,నూకల నవీన్,కొండ యాకన్న, నర్కుటి ఛలపతి రాజ్, పప్పు శెట్టి సంతోష్, కు మ్మరికుంట్ల శివ, నడిగడ్డ సందీప్, శివ గణేష్,తాటి జగదీ ష్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

**బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ.**



**రాయపర్తి ,డిసెంబర్5, ప్రజా జ్యోతి.** పాలకుర్తి కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్దత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని మోసం చేయడం జరిగింది.నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.జే.వైఎం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ సీనియర్ నాయకులు

# రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్**

**మరిపెడ,డిసెంబర్05(ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్ అన్నారు.మండల కేంద్రంలోని గుండెపూడి ఐకేపీ సెంటర్ ను సందర్శించి,అయన మాట్లాడుతూ... ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు. పంట రుణాలు 2024-25, వానాకాలానికి రూ.81,477 కోట్లు ప్రణాళిక రూపొందించి నేటి వరకు 6 లక్షల మందికి రూ.10 వేల కోట్లు మాత్రమే రుణ పంపిణీ చేశారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రైతులు వ్యవసాయ తరుణంలో ప్రైవేట్ రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు.రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నది.రైతు భరోసాను యాసంగితో కలిపి వెంటనే రైతులకు చెల్లించాలి.ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తునప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాలయాపనను నివారించి భూమాత సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో ఏటా6లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి.ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలి. క్వింటాల్ పత్తికి రూ.475,వరికి రూ.500 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలి. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని,వడ్ల కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐ పెంచాలని, తేమ పేరుతో రైతాంగానికి నష్టం చేయవద్దని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం గ్రామ కార్యదర్శి అల్లీ శ్రీనివాస్ రెడ్డి,యామిని నారాయణ, రాజశేఖర్, వెంకట్ రెడ్డి, ఎల్లమ్మ,రమేష్,అశోక్,వెంకన్న,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన పర్వతగిరి

**- మాలధారులతో కిటకిటలాడిన పెద్ద చెరువు**

**- కనుల పండువగా హరిహరసుతుని ఊరేగింపు, జలక్రీడలు**



**పర్వతగిరి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలకేంద్రలో అయ్యప్పస్వామి ఆలయ మండల పూజ మహోత్సవం పంబారట్టు ఉత్సవం అత్యంత వైభవంగా సాగింది. గురుస్వామి వేద మంత్రోచ్చారణల నడుమ వేలాది మంది మాలధారులతో (రిజర్వాయర్) పెద్ద చెరువు కిటకిటలాడగా, ఆ ప్రాంతమంతా అయ్యప్ప శరణుఘోషతో మార్మోగింది. కేరళలోని పంపానది తరహాలో ఇక్కడ కూడా నియమనిష్టలతో అయ్యప్పకు జలక్రీడలు నిర్వహించగా పర్వతగిరి అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో కార్యక్రమం ఆద్యంతం కనులపండువగా జరిగింది. తొలుత అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అయ్యప్పను అలంకరించిన ఊరేగింపు వాహనంపై ప్రతిష్ఠించారు. రామాలయం నుంచి వేలాది మంది దీక్షాపరులు, భక్తుల ఆధ్వర్యంలో స్వామి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు అల్లూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్ మీదుగా పెద్ద చెరువు కట్టవద్దకు సాగింది. మాలధారుల భజనలు, బాణాలు, కత్తులు చేతబూని డప్పుచప్పుళ్ల, మంగళవాయిద్యాల మధ్య ఐదు గంటల పాటు ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో ఎదురొచ్చి కొబ్బరికాయలు కొట్టి భక్తిభావాన్ని చాటుకున్నారు. అనంతరం చెరువు వద్ద జలక్రీడలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి తేనె, పండ్లు, జీడిపప్పు, చెక్కర, పెరుగు, పాలు, క్షీరం, కొబ్బరినీరు, విభూది, పసుపు, గంధం, వివిధ రకాల పుష్పాభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో స్వామిని అలంకరించారు. జల క్రీడలు పూర్తయిన తర్వాత పంబా సద్ది (మహా అన్నదానం)ని చెరువు దగ్గర పెద్దమ్మ గుడి ఆవరణలో మాలధారులు, భక్తులు వేల మంది సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. విగ్రహాల దాతలువినాయక విగ్రహ దాత వర్దినేని సాయి కృష్ణ, లక్ష్మీదేవి విగ్రహ దాత బొల్లోజు రవీంద్ర చారి, జమున, అయ్యప్ప స్వామి విగ్రహ దాత బొల్లోజు రవీంద్ర చారి, కొత్త రవితేజ.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

***నూతన యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**



**పర్వతగిరి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్లైన్ ఎన్నిక లలో నూతన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పర్వతగిరి గ్రామానికి చెందిన కందికట్ల అనిల్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ,యువజన కాంగ్రెస్ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. ఆయన ఎన్నికకు పరోక్షకంగా ప్రత్యేకంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరికీ రాజ్యాంగంపై అవగాహన అవసరం

***అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్**



**పర్వతగిరి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఎనిమిది తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో భారత రాజ్యాంగం దాని విశిష్టత దేశ పరిరక్షణలో రాజ్యాంగం యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించబోవు మీటింగ్ లో నగదు బహుమతి తో పాటు మెమంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యాంగం పట్ల అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భిక్షపతి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు మడత భాస్కర్, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్నే గ్రామంలో పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత

***పేద కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటా**

***రూ 5 వేలు ఆర్థిక సహాయం**

***సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్**



**బచ్చన్నపేట డిసెంబర్ 05(ప్రజాజ్యోతి):** మండలం కొన్నే గ్రామానికి చెందిన కుందారపు రవి లావణ్య కూతురు మానస వివాహానికి కొన్నే గ్రామానికి చెందిన సామాజికసేవకులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ గురువారం హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ. గ్రామంలో పేద కుటుంబాలను ఆదుకోవడంలో తనవంతుగా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ మల్గ సిద్ధిరాములు,చెవిటి శ్రీకాంత్,బింగి భరత్,చెవిటి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష

**మరిపెడ,డిసెంబర్05(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అన్నసంతర్పణ భిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.క్రీ శే మూడు శాంతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మూ డు శ్రీ కుమార్ భార్య సునీత మనవళ్ళు కలిసి 150 మంది శివ స్వాములు,అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వాములు నీలం పుల్లయ్య,బాలానాగు నాగరాజు,వెంకంపహాడ్ శ్రీను, కొమ్మానబోయిన బిక్షం,కేసోజు వేణు, డోజర్ బిక్షం,జాటోత్ వెంకటేష్,బానోతు విజయ్ కుమార్, కుసుమ విక్రమ్, ప్రతాప్ అని నాగరాజు,బానోతు శ్రీ కుమార్ ,బానోతు ఉదయ్,ఇస్లావత్ సుధాకర్,వెంకట్రాం,భానోతు అఖిల్, శివస్వాములు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



## వాయిదా పడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

తుంగతుర్తి, డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి): ఈనెల 7 న నిర్వహించ తలపెట్టిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...7 వ తారీఖున నిర్వహించనున్న నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడిందని త్వరలో మరో తేదీని ప్రకటిస్తాం అని తెలిపారు.ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, టౌన్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేయాలంటూ ఎం సి పి ఐ యు ధర్నా

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య




మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. వృద్ధులకు 4వేలు, దివ్యాంగులకు ఐదువేలు పెన్షన్ ఇవ్వాలని, కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి 15,000 అందించాలని, 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ నెరవేర్చాలి అన్నారు. రైతుబంధు సహాయాన్ని, రైతు రుణమాఫీ మిగిలిన మొత్తాన్ని అందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలపై జరుగుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సైదమ్మ, పోతుగంటి కాశి, జ్యోతి, చంద్రకళ,భరత్, మురళి,ప్రేమ్ కుమార్, ప్రశాంత్ కిరణ్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి మీడియా కన్వీనర్ గా నర్రబాలు నియామకం

దేవరకొండ,డిసెంబర్ 5



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా మరియు కమ్యూనికేషన్ నల్గొండ జిల్లా కన్వీనర్ గా దేవరకొండ మండలానికి చెందిన నర్ర బాలు బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కి, టీపీసీసీ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కి ,కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## సోలిస్ ట్రాక్టర్ పై రైతులకు అవగాహన

పెన్ పహాడ్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సోలిస్ యానిమర్ లిమిటెడ్, కంపెనీకి సంబంధించిన సూర్యాపేట డీలర్ సంగీత్ రెడ్డి ఆధ్వర్యంలోడెమో






నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఇతర ట్రాక్టర్ల కంటే సోలిస్ కంపెనీ ట్రాక్టర్ వాడడం ద్వారా మైలేజ్, పికప్ విషయంలో మెరుగైన లబ్ధి పొందుతారని అన్నారు.అనంతరం మిగతా ట్రాక్టర్లతో సహా దిగుబడి పొలాలలో రైతుల ఎదుట వారి ట్రాక్టర్ తో దుక్కిదున్ని చూపించడం జరిగింది. అనంతరం రైతులకు భోజనం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులకు కంపెనీవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం

- రేపు రాజీవ్ ప్రాంగణంలో లక్ష మందితో బహిరంగ సభ
- గత ప్రభుత్వంలో పనులు చేయలేదు.. మా ప్రభుత్వం వచ్చాక వంద శాతం పనులు
- ఎస్ఎల్బిసి కి సిఎం 4540 కోట్లు పెంచి ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కావలసిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, అధికారులకు ఆదేశం

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణం లో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం అయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80 శాతం పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు.బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కెట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్బిసి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని,





అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని, 4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ 2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎల్బిసి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని, అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే నార్కెట్పల్లి, దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు. పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హొటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని, వచ్చే నెలలో మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని తెలిపారు.నల్గొండలో ఎస్ఎల్బిసి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయ క్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, డిఎస్పి శివారాం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సంచలనాల కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం మీడియాకు అలవాటుగా మారింది

- దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుంది
- ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన గుత్తా
- గ్రాండ్ సక్సెస్ అయిన మెడికల్ క్యాంపు భారీగా తరలి వచ్చిన జర్నలిస్టులు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రభుత్వానికి, ప్రజలకు మీడియా వారధిగా నిలవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సంచలనం కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం ఇప్పుడు కొన్ని మీడియాలకు అలవాటుగా మారిందని, దానివల్ల మొత్తం మీడియా ఇమేజ్ కు బంగం వాటిల్లుతుందన్నారు. గురువారం నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల హెల్త్ క్యాంపును గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వార్తలు, వృత్తే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా జర్నలిస్టులు చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగా ఏర్పడిన నల్గొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల వనభోజనాలు కూడా ఏర్పాటు చేసుకొని ఒకచోట కలవడం శుభ పరిణామం అని.. జర్నలిస్టులకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి,



గౌరవ అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని, ఇందులో భాగంగానే ఇటీవల కార్తీక వనభోజనాలు, ఇవాళ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. కోరిన వెంటనే మెడికల్ క్యాంపు నిర్వహణకు ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్, తమ విజ్ఞప్తి మేరకు కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు సుమారు 200 మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు మెడికల్



క్యాంప్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రఫుల్ కిల్లారు, శిల్పారెడ్డి, చేతన్ వీరమనేని, రాఘవేందర్ గౌడ్, కమల్ తేజ్, భాను తేజ, వినీత జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైద్యులకు ప్రెస్ క్లబ్ కార్యవర్గం జ్ఞాపికలు అందజేసి, ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, కార్యదర్శులు జూలకంటి అశోక్ రెడ్డి, మంజుల, ఉయ్యాల లింగయ్య, కార్యవర్గం కట్టా సుధాకర్, విజయభాస్కర్, ఉపేందర్, సయ్యద్, రామకృష్ణ, జిల్లా యాదయ్య, అశ్వక్ అహ్మద్, మదనా చారి, జాకీర్ అలీ, బజరంగ్ ప్రసాద్, రవీందర్ రెడ్డి, భాస్కర్, మీసాల శ్రీనివాస్, కనకయ్య, ప్రేమ్, హరి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు గణేష్, జనార్ధన్ రెడ్డి, ఫణీంద్ర, ఎం. రాంప్రసాద్, సత్యనారాయణ, సోమ చంద్రశేఖర్, చిక్కుల యాదగిరి, శ్రీధర్, చాంద్, అతీక్ అహ్మద్, అంజయ్య, రమేష్, కోటగిరి రామకృష్ణ, కంది శ్రీను, భవాని ప్రసాదు, కారింగుల శ్రీను, ఖలీం, కత్తుల హరీ, స్రవంతి, రవి, వెంకట్, బాలరాజు, సాయి, ముచ్చర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అడ్డంకులు

- సమస్యలకు నిలయాలుగా గురుకులాలు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం
- ఆరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు
- పాఠశాల సిబ్బంది అడ్డుకోవడంతో నిరసన
- సర్కారుపై బిఆర్ఎస్వీ నాయకుల ఫైర్

తుంగతుర్తి, డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొని ఉన్న వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అడుగడుగునా తమను అడ్డుకుంటున్నారని



బీఆర్ఎస్వీ నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల సందర్శనకు బీఆర్ఎస్వీ బృందం గురువారం ఉదయం వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న యాజమాన్యం వెంటనే గురుకుల పాఠశాల గేట్లు మూసివేసి తాళాలు వేసింది. దీంతో చేసేదేం లేక గేటు ముందర కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ..గురుకుల బాలుర పాఠశాలకు ప్రహరీ సరిగ్గా లేదని, విద్యార్థులు పడుకోవడానికి వసతులు, మరుగుదొడ్లు సక్రమంగా లేవని, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నిర్వహణ లోపంతో 11 నెలల్లో 48 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని తెలిపారు.గత కేసీఆర్ పాలనలో 300 ఉన్న గురుకులాలను 1000 కి పెంచి అన్ని వసతులు, సదుపాయలు కల్పించి నాణ్యమైన భోజనం అందించారని చెప్పారు. ఇప్పటికైనా గురుకులాల పై ఉమ్మడి జిల్లా మంత్రులు, తుంగతుర్తి శాసనసభ్యుడు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్ను



కాపాడాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,బీఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శిగ వెంకట్, జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్,నియోజకవర్గ అధ్యక్షుడు గునిగంటి సంతోష్, వడ్డేపల్లి సందీప్, వేల్పు కొండ రామకృష్ణ, మెండే సురేష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న,ఉప్పుల నాగమల్లు, వెంకటేష్, మల్లికార్జున్, మట్టి పల్లి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థాలు చెరువులో వేయడంపై చర్యలు చేపట్టాలంటూ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, డిసెంబర్ 05,( ప్రజాజ్యోతి ): పట్టణంలోని చికెన్ వ్యర్థాలను చెరువులో వేస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలంటూ గురువారం ఎస్ఎఫ్ఐ నాయకుడు మూడవత్ జగన్ నాయక్



ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా కొందరు వ్యక్తులు పట్టణంలోని చికెన్ షాపుల వద్ద వ్యర్థాలను సేకరించి, వాటిని రీసైక్లింగ్ ప్లాంట్ కు తరలించకుండా రుద్రారం చేపల చెరువులో వేస్తున్నారని అన్నారు. ఈ చర్య వలన వ్యర్థాలతో పెరిగిన చేపలు తినడం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారని, చెరువు నీరు కలుషితమవుతుందని ఆరోపించారు. గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని, ఇప్పటికైనా సబ్ కలెక్టర్ దృష్టిసారించి ఏం చెంప విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంటసిపిఎం నాయకులు శ్రీను నాయక్, సూర్య నాయక్ లు ఉన్నారు.

## భూ సర్వేను తనిఖీ చేసిన సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు

తిరుమలగిరి (సాగర్), డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి): తిరుమలగిరి సాగర్ మండలంలోని చింతలపాలెం, తిమ్మాయిపాలెం, నెల్లికల్ గ్రామంలో కొనసాగుతున్న భూ సర్వేను గురువారం చింతలపాలెం, తిమ్మాయి పాలెం, నెల్లికల్ గ్రామ శివార్లలోని భూములను సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ శివారు లో ఉన్న పట్టా నెంబర్ హద్దు రాళ్లను సర్వే చేశామన్నారు. కాస్తు కబ్జాలో ఉన్న ప్రతి రైతులకు పట్టాలు చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట డీఐ రమణయ్య, కాంగ్రెస్ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, సర్వేయర్ హరీష్, విజయ్, రాము, శోభన్, ప్రతాప్, జైహింద్ తదితరులున్నారు.



## మాదక ద్రవ్యాలపై అవగాహన



కామారెడ్డి బ్యూరో, డిసెంబర్5 (ప్రజాజ్యోతి); కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థి విద్యార్థులకు మాదక దవ్యాలపై మాచ రెడ్డి పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమములో , కళాబృందం, షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు. నార్కోటిక్ టోల్ ఫ్రీ నెంబర్. 1908 లేదా 8712671111, షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు, కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్ 100, 108, 1930, 181 ల సద్వినియోగం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి నకళాబృందం సభ్యులు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్బి సీఐ 2 | 8712686109 |
| ఎస్బి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్పి కంట్రోల్ అండ్డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం

*** అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి**



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యం మరియు సౌలభ్యం కల్పించే దృక్పథంతో శరవేగంగా జరుగుతున్న పునరాభివృద్ధి పనులు.భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో రూపాంతరం చెందుతుంది. ఈ దిశలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఎంపిక చేసి పునరాభివృద్ధి చేస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకం ఊపందుకుంది. ప్రస్తుతం పెద్ద ఎత్తున చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్న ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా ఉన్నాయి. వీటితోపాటు జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి స్టేషన్ అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా రూపొందించబడింది. భారత రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిచేయడం లక్ష్యంగా పెట్టుకుని ఏ.బి.ఎస్.ఎస్.విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌లలో పాట్రోనేజ్ పెంపొందించే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింది పునరాభివృద్ధికై ఎంపిక చేసిన 40 రైల్వే స్టేషన్‌లలో కామారెడ్డి స్టేషన్ ఒకటి. తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు కామారెడ్డి పట్టణం ప్రధాన జిల్లా కేంద్రం. 1896 సంవత్సరంలో 629 కి.మీ పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం ప్రారంభించబడింది. ఇది దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉంది. ఇది పూర్వం నిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్.) మరియు గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్- మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్-మన్మాడ్ తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న ఒక ముఖ్యమైన రైలు మార్గం. సికింద్రాబాద్-మన్మాడ్ రైలు మార్గం కామారెడ్డిని కలుపుతూ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను మరియు ప్రయాణీకులకు రవాణా సేవలను అందించే ప్రధానమైన వనరు .అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు కామారెడ్డి రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలో నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి.-4)గా వర్గీకరించబడింది. కాచిగూడ - ముద్ఖేడ్ మార్గంలోనున్న ఈ స్టేషన్ కామారెడ్డి మరియు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. ఈ స్టేషన్‌లో సికింద్రాబాద్, నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూరు మొదలైన అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లు కూడా ఆగుతాయి. ఈ స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద సుమారుగా రూ. 39.84 కోట్లతో పునరాభివృద్ధి చేయడానికి గుర్తించబడింది .ప్రతిపాదిత పనులు సుమారు 360 చ.మీ. విస్తీర్ణంతో స్టేషన్ భవన పునరాభివృద్ధి.స్టేషన్ ప్రాంగణం అభివృద్ధి (సుమారు 2450 చ.మీ.లు )

**స్టేషన్ మొదటి ప్రవేశ ద్వారం సౌకర్యాల అభివృద్ధి.**

రెండవ ప్రవేశం ఏర్పాటు మరియు ఇప్పటికే ఉన్న షెడ్‌ను బుకింగ్ కార్యాలయంగా మార్చడం.మొదటి ప్రవేశంలో జి.ఆర్.పి. కార్యాలయాన్ని కూల్చివేయడం పూర్తయింది మరియు ట్రాక్ మెషిన్ విశ్రాంతి గదిని జి.ఆర్.పి. కార్యాలయంగా మార్చడం పురోగతిలో ఉంది.ప్రయాణీకుల సౌకర్యార్థం 3 లిఫ్టులు & 2 ఎస్కలేటర్ల ఏర్పాటుతో పాటు 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన నిర్మాణం.ప్లాట్‌ఫారమ్ ఉపరితల మెరుగుదల.ప్లాట్‌ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.దివ్యాంగుల సౌకర్యాలతో సహా టాయిలెట్ల మెరుగుదలలు మరియు నిర్మాణం.స్టేషన్ ప్రాంగణంలో కళలు మరియు సంస్కృతిని వర్ణించడం.

ప్రయాణీకులకు అనుకూలంగా కోచ్ ల ను తెలిపే మరియు రైళ్ల రాకపోకలను తెలియజేసే సూచిక బోర్డులు.వి.ఐ. పి.లాంజ్ అభివృద్ధి పనులు పూర్తి చేయబడినాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో అన్ని పనులు ఏకకాలంలో శర వేగంగా జరుగుతున్నాయి.

## కొత్తగా ఒక్క పించన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు జరుపుకుంటున్నాయని ప్రశ్నిస్తూ, కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం.ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది,రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసింది,ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదని,యాడాది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల పై కామారెడ్డిలో బైక్ ర్యాలీ సందర్భంగా బీజేపీ నాయకులు,బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీజేపీ కార్యకర్తలు ఏడాది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పట్టణంలోని పురవిధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎస్ఐ గ్రౌండ్ నుండి ప్రారంభం అయిన బైక్ ర్యాలీ కొత్త బస్ స్టాండు, నిజాం సాగర్ చౌరస్తా, కమాన్, స్టేషన్ రోడ్, పొట్టి శ్రీరాములు విగ్రహం, జె పి ఎన్ విగ్రహం, పాంచ్ చౌరస్తా, పెద్దబజార్, ల మీదుగా దేవునిపల్లి వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 6 గ్యారెంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 66 అబద్ధపు మాటలతో పబ్బం గడుపుతుంది తప్ప ప్రజాపాలన చేయటం లేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి కొత్తగా ఒక్క పింఛన్, ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వానికి సంబరాలు ఎందుకు అని ప్రశ్నించారు. ఒక్క లబ్దిదారుడికి కూడా సొంత ఇంటి కళ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా నమూనా అని ప్రశ్నించారు. ఏడాది పాలన పూర్తిగా విఫలం అయ్యింది అని, రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందనీ అన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప యాడాది కాలంగా రేవంత్ రెడ్డి చేసింది యేమి లేదనీ అన్నారు.

## పూర్తిస్థాయిలో ఒక్క గ్యారెంటీ కూడ అమలు చేయని ప్రభుత్వం




**బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో పూర్తిస్థాయిలో ఒక గ్యారెంటీ అమలు చేయలేదని బిజెపి నాయకులు అన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం బాన్సువాడ బిజెపి కార్యాలయం నుంచి ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలు నీటి మీద రాతలే అయ్యాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ. 2500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు స్కూటీ, ఆడబిడ్డ పెళ్లికి రూ. లక్ష ఆర్థిక సాయం, తులం బంగారం హామీలు ఏమయ్యాయన్నారు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, యువజన వికాసంలో భాగంగా విద్యార్థులకు రూ. 5 లక్షలు విద్య భరోసా కార్డు హామీలు బుట్ట దాఖలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి హన్మాండ్లు, బీర్కూరు మండల అధ్యక్షుడు సాయికిరణ్, శంకర్, భాస్కర్ రెడ్డి, కోణాల గంగారెడ్డి, మోహన్ రెడ్డి, శివశంకర్, శ్రీకాంత్, వెంకట్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సమగ్ర నివేదిక సమర్పిస్తాం





**బీసీ డేడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు వెల్లడి**
**స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞాపనలు స్వీకరణ**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, డిసెంబర్ 05 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా ఏర్పాటైన బీసీ డెడికేటెడ్ కమిషన్ గురువారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ ఉమ్మడి (నిజామాబాద్, కామారెడ్డి) జిల్లాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు, కార్యదర్శి బి.సైదులు ఆయా కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి రాతపూర్వకంగా విజ్ఞాపనలను స్వీకరించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్ కు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్, మేదరి, పూసల సంఘం, వడ్డెర సంఘం, చేతివృత్తుల, కుల సంఘాలు, కుమ్మరి, యాదవ, రజక, వీరభద్రీయ, నకాషీ, వాల్మీకి, ముస్లిం మైనారిటీ, దూదేకుల, బాగ్బాన్, మేర, గాండ్ల తేలి కుల, మత్స్య సహకార తదితర సంఘాల ప్రతినిధులు తమతమ కులాలవారి ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులను కమిషన్ చైర్మన్ కు వివరిస్తూ విజ్ఞాపనలను సమర్పించారు.

ముఖ్యంగా కుల వృత్తులపై ఆధారపడి జీవనాలు వెళ్లదీస్తున్న తమకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, ఇప్పటివరకు స్థానిక సంస్థలలో స్థానం లేని కులాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించేలా ప్రతిపాదించాలని, నాయిబ్రాహ్మణ వృత్తికి ప్రమాదకరంగా పరిణమించిన కార్పొరేట్ సంస్థలను నియంత్రిస్తూ తమకే పేటెంట్ హక్కులు కల్పించాలని, పూసల జాతిని ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని, చేతివృత్తులు, కుల సంఘాలను ఏ, బి, సి, డి వర్గీకరణ చేస్తే మేలు జరుగుతుందని, బీసీలకు రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని, మేదరి కులస్తులను ఇతర రాష్ట్రాల తరహాలో తెలంగాణాలో కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని, ముస్లిం మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 12.5 శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలని, బాగ్బాన్ కులానికి గుర్తింపు కల్పించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కమిషన్ కు విజ్ఞాపనలు అందజేశారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, స్థానిక సంస్థలలో బీ.సీ రిజర్వేషన్లు ఎలా ఉండాలనే దానిపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ప్రత్యేకించి గ్రామపంచాయతీలో, వార్డులో, జిల్లా, మండల పరిషత్ లలో ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలో పేర్కొనే విషయమై కమిషన్ ఏర్పాటయ్యిందని చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాలలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 8 ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన అనంతరం అన్ని అంశాలను కూలంకశంగా పొందుపరుస్తూ సమగ్ర నివేదిక సమర్పిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా, బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువ మంది వారి విజ్ఞాపనలు అందించారని, కులాలను ఏ, బి, సి, డి గా వర్గీకరణ చేస్తే ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయాన్ని వెలుబుచ్చారని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని, తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు సమర్పించినట్లు చైర్మన్ వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, కామారెడ్డి జెడ్పి సీఈఓ చందర్ రాథోడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్05(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 బోనస్ తో పాటు ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేసిన సందర్భంగా నాగిరెడ్డిపేట్ గ్రామంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు సాయ గౌడ్ మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతుల ఖాతాలో బోనస్ జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు కావాలని రైతులకు తప్పు దోవ పట్టిస్తున్నాయని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ గ్రామ అధ్యక్షులు బాయమొల్ల సాయగౌడ్, ఉపాధ్యక్షుడు గోపాల్, యూత్ అధ్యక్షులు పల్లె రాజు నాయకులు మన్నె వెంకట్,బోయిని హన్మాండ్లు మన్నే యాదగిరి,మన్నె మల్లేశం, భీమయ్య, రమేష్, కృష్ణయ్య, వెంకట్ రాములు,కిష్టయ్య, రాము నరేందర్, నందు, మరియు రైతులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో




**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్, చిన్న ఆత్మకూరు,పెద్ద ఆత్మకూర్, మాటూర్, మాసన్ పల్లి గ్రామ పంచాయతీలలో గల పోలింగ్ స్టేషన్ లను గురువారం ఎంపీడీవో ప్రభాకర్ చారి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి పోలింగ్ స్టేషన్ లలో అన్ని వసతులు ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామాలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించినట్లు వారు తెలిపారు.అనంతరం ఆయా గ్రామాలలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. అలాగే అంగన్వాడీ సెంటర్లు పరిశీలించి తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్,రవీందర్ పాల్గొన్నారు.

## ఈనెల 6, 7 తేదీల్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 6, 7 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డీఈఓ రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 23 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 400 ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రదర్శనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ ఎంఈఓలు నాగేశ్వరరావు, చందర్, వెంకన్న, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కుశాల్,తపస్ జిల్లా కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



# ఛలో బీహార్ బోధ్ గయా

- బాంసెఫ్ ములనివాసి సంఘ్ భారత్ ముక్తి మోర్చా
- జాతీయ మహాసభలు కరపత్రలు ఆవిష్కరణ
- పాత్లావత్ గట్ట్యా నాయక్ బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు

పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):
డిసెంబర్ 18 నుండి 22 వరకు బీహార్ లోని బోధ్ గయా లో జరుగే బాంసెఫ్ ములనివాసి సంఘ్ 41 వ భారత్ ముక్తి మోర్చా 14 వ జాతీయ మహాసభాలను వికారాబాద్ జిల్లా పరిగి



నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్టం నుండి ములనివాసి బహుజన సోదరులు పెద్ద ఎత్తున బయలుదేరాలని పాత్లావత్ గట్ట్యా నాయక్ బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు. గురువారం బాంసెఫ్ ములనివాసి సంఘ్ భారత్ ముక్తి మోర్చా జాతీయ మహాసభలు కరపత్రలు ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ బహుజన సిద్ధాంతం ఐదు రోజులు నిరంతరం ఈ దేశంలో ములనివాసి బహుజనుల పై జరుగుతున్న అన్యాయం ను పూర్తిగా వివరించి అందరిని అవగాహనా కల్పిస్తారని అన్నారు. అదేవిధంగా భారీ ఎత్తున బీహార్ లోని బోధ్ గయా చేరుకొని మహాసభలను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో భారత్ ముక్తి మోర్చా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, మండల నాయకులు బాబ్య నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా అనిల్ కుమార్ గౌడ్ ఎన్నిక



బషీరాబాద్ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి :
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలక్షన్ లో వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా బషీరాబాద్ మండలం నావల్గా గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నాకు మీ యొక్క అమూల్యమైన 1699 ఓట్లు వేసి గెలిపించిన వికారాబాద్ జిల్లా అక్క చెల్లెలికి,అన్న తమ్ముళ్ళకి అందరికీ మరియు ఈ ఎలక్షన్ లో నాకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మరియు సహకరించిన కాంగ్రెస్ ప్రతి కార్యకర్త కి నాయకులకి నాయొక్క ధన్యవాదాల అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుని సన్మానించిన మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పెట్ డిసెంబర్ 5( ప్రజా జ్యోతి ):
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సహకారాలు అందించాలని మండల పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్



యాదవ్ పేర్కొన్నారు గురువారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షునిగా ఎంపికైన సుభాష్ ని పూలమాలలు వేసి శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొన్ని రోజులకే యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీకి నా సేవలు అమోఘంగా అర్పిస్తానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన పురపాలక చైర్మన్ అశోక్ కుమార్

పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గురువారం పట్టణ కేంద్రంలో




స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ పనులను పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, పురపాలక అధికారులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం ..

తాండూర్ డిసెంబర్ 5ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళా అదృశ్యం అయినా ఘటన చోటు చేసుకుంది. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గౌతాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరీ స్వప్న అనే మహిళా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఈ నెల 4న బయటికి వెళ్లినట్లు అదృష్టమైన మహిళా భర్త మ్యాతరీ శ్రీనివాస్ గురువారం రోజు కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# మహిళాల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం

- విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన
- బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు

పరిగి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలోని




జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు,1930 ,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ఫ్రీ



నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం -181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు, అధ్యాపక బృందం, షీటీం సభ్యులు మనీషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిసంక్షేమకార్యక్రమాలే ప్రభుత్వ లక్ష్యం

స్పీకర్ ప్రసాద్ కుమార్

మోమిన్పేట్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):
అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం , అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సభాపతి ప్రారంభించారు. మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ



ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. 266 కోట్ల నిధులతో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు.
కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని



వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సుభాష్ గౌడ్ సురేందర్ మహంత్ స్వామి విఠల్ జనార్దన్ రెడ్డి వేమారెడ్డి మా నేయ్య యాదయ్ రఘురాం రెడ్డి ఈ వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి మహేందర్ చారి చంద్రన్న విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సుజనా కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుభాష్ఎంపీడీవో విజయలక్ష్మి తహసిల్దార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి
ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని పెర్కంపల్లి తండా,



పెర్కంపల్లి, ఎన్కేపల్లి, అగ్గనూర్, మల్రెడ్డిపల్లి, జుంటుపల్లి, పగిడిపల్లి, రేలగడ్డ తండా, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, గిరిజాపూర్, చెన్నారం, అక్కంపల్లి, లక్ష్మీనారాయణపూర్, జక్కేపల్లి, ముకుందాపూర్, హాజీపూర్, కిష్టాపూర్ గ్రామాలలో ప్రజాపాలన విజయోత్సవ సందర్భంగా పర్యటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఆయనకు గ్రామ స్తులు, మండల పార్టీ నాయకులు ఘ నంగా స్వాగతం పలికారు.
అనంతరం ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మహిళల అభివృద్ధి తమ లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే నెరవేరుస్తామని అన్నారు. మీకు ఏమైన సమస్యలు ఉంటే నన్నుసప్రందించండి మీకు పనులు చేసే బాధ్యత నాది అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటి వరకు ఐదుచేశామని మిగిలినవి అతి తొందరలో అమలు



చేయనున్నామన్నారు. అబివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రైతులందరికి త్వరలోనే రైతు భరోసా వేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ, రైతు భరోసా తొందరలోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వేర్చేందుకు ప్రతి ఒక్కరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. మీకు ఎలాంటి పనులు ఉన్న సిఎంతో మాట్లాడి చేపించే భాద్యత నాదేనని అన్నారు. ఈ కార్యక్రమ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మారె కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
-భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు

పటాన్ చెరు/ప్రజాజ్యోతి(డిసెంబర్05)
స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ





వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.
శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, డిసెంబర్ 5(ప్రజాజ్యోతి):
రాయికోడ్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష మనికంఠ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల భాగంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ





సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో అల్లాపూర్ గ్రామ పరిధిలోగల గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల లో పుట్టినరోజు వేడుకలను విద్యార్థులచే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ వినయ్ కుమార్, సెక్రెటరీ రవికుమార్, డైరెక్టర్ గొల్ల విట్టల్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత,ఆర్థిక స్వలంబన పెంపొందించాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, డిసెంబర్05, ప్రజాజ్యోతిప్రతినిధి :
జిల్లాలో ఇందిరా క్రాంతి, మహిళా శక్తి పథకం కింద నిర్వహించిన అనేక కార్యక్రమాల ద్వారా మహిళా లను కోటేశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు -2024 ,ఇందిరా క్రాంతి పథకం , మహిళా శక్తి లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా క్యాంటీన్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా మంత్రికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ మహిళా శక్తి పథకం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకూ, సమాజ ఆర్థిక ప్రగతికీ ప్రధానమైనదని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా క్రాంతి పథకం, మహిళల ఆర్థిక స్వాలంబనాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడమే ప్రధాన ఉద్దేశ్యం అని,మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మాత్రమే ఈ క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడిందన్నారు. మహిళలు సాధికారత,ఆర్థిక స్వలంబన పెంపొందించాలని అన్నారు.ఈ క్యాంటీన్ మహిళా సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా ఈ మహిళ క్యాంటీన్లు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయాలనీ సూచించారు. సమాజంలో మహిళా శక్తిని ప్రోత్సహించే దిశగా ఈ తరహా కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, తద్వారా కుటుంబాల స్థితి మెరుగవుతాయని మంత్రి అన్నారు.ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే మహిళలుతమ కుటుంబ ఆర్థిక పరిస్థితినిమెరుగుపరుచుకోగలుగుతారని మంత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కలెక్టరేట్ క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని,క్యాంటీన్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు.వివిధ రంగాల్లో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని మరింత ముందుకు రావాలని కలెక్టర్ అన్నారు. అనంతరం మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాలకు మొత్తం రూ. 650.20 కోట్ల విలువైన బ్యాంకు లింకేజ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చొప్పదండి సర్కిల్ పరిధిలో కేసుల సంఖ్య 775

చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

ఎన్ని చట్టాలు చేసినా, అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నా, అపరాధ రుసుములు వసూలు చేసినా నేరాల సంఖ్య మాత్రం తగ్గటం లేదు. ప్రతి సంవత్సరం కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. చొప్పదండి పోలీస్ సర్కిల్ పరిధిలో గత సంవత్సరం 702 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 775 కేసులు నమోదయ్యాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు గత సంవత్సరం 289 కాగా ఈ సంవత్సరం 324 కేసులు నమోదయ్యాయి. చొప్పదండి స్టేషన్ పరిధిలో గత సంవత్సరం 215 కేసులు కాగా ఈ సంవత్సరం 286, రామడుగు పరిధిలో గత సంవత్సరం 189 కాగా, ఈ సంవత్సరం 216 కేసులు, గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం 240 కాగా ఈ సంవత్సరం 273 కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం నమోదైన కేసుల్లో హత్యలు3, కిడ్నాప్ లు 4, అత్యాచారాలు 6, రాబరి 1, దొంగతనాలు 20, దాడుల కేసులు 91, చీటింగ్ 78, హత్యాయత్నం 1గా ఉన్నాయని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ గురువారం "ప్రజా జ్యోతి" కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. యాక్సిడెంట్ కేసులు మొత్తం 77 నమోదు కాగా ,22 మంది చనిపోయినవి, 55 మంది గాయాలైనవి ఉన్నాయని పేర్కొన్నారు. వాహనాల డ్యామేజ్ కేసులు 3, కాగా 275



కేసులు భూమి వివాదాలు, దూషణలు, దాడులకు సంబంధించినవి ఉన్నాయని సిఐ తెలిపారు. మిస్సింగ్ కేసులు 38 కాగా 33 మందిని ట్రేస్ చేయడం జరిగిందని, ఇంకా 5 కేసులలో దర్యాప్తు జరుగుతుందని వివరించారు. ఆత్మహత్యలు ,మరణాలకు సంబంధించి 75 కేసులు నమోదయ్యాయని తెలిపారు. 22 కేసులలో 200 మందిని బైండోవర్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీటు బెల్ట్ లేని కేసులు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం తదితర కేసులలో 4,841 ఈ చలాన్ కేసులు నమోదు చేసి రూ. 11,37 ,815 వసూలు చేసినట్లు సీఐ చెప్పారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాజుల అజయ్ గౌడ్

కొడిమ్యాల,డిసెంబర్ 05,(ప్రజాజ్యోతి):



మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాచుపల్లి గ్రామానికి చెందిన గాజుల అజయ్ గౌడ్ ఎన్నికయ్యారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయగా సమీప అభ్యర్థిపై 619 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఈ మేరకు బుధవారం ఫలితాలు వెలువడ్డాయి.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తుల కృషిచేస్తానని,మూడోసారి ఓట్లు వేసి గెలిపించిన మండల కాంగ్రెస్ యువతకు కృతజ్ఞతలు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి ,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):



చొప్పదండి మున్సిపాలిటీ 11వ వార్డులో పందిళ్ళ రాజయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు, చొప్పదండి మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వెంకటేష్ కు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది.

## రైస్ మిల్ కార్మికుడు రోడ్డు ప్రమాదంలో మృతి

సుల్తానాబాద్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)



సుల్తానాబాద్ మండలంలోని రైస్ మిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కార్మికుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు స్థానిక సమాచారం మేరకు సుల్తానాబాద్ మండల పరిధిలోని గల శాస్త్రి నగర్ పల్ల రైస్ మిల్లు ఆపరేటర్ గా ప్రసాద్ పనిచేస్తూ వాహనంతో వస్తుండగా అతి వేగంగా వస్తున్న ఏపీ 15 టి ఏ 5589 లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నట్టుగా తెలిపారు

## భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి,డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం పరామర్శించారు. చాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో



మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు చొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజయ్య కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, పెద్ది రాజేందర్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

### - మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక

హుజురాబాద్, డిసెంబర్ 5, ప్రజా జ్యోతి :

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని హైదరాబాదులో తన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక - శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజరాబాద్ లోని పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లినందుకు విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికే వదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి, అపరాజ ముత్యం రాజు, మక్కపల్లి కుమారస్వామి, బిఆర్ఎస్వీ నాయకులు విడపు అనురాగ్,




శివసాయి, గాలి సాయి, అనుదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తేజస్వి

గోదావరిఖని , డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖని కి చెందిన తేజస్వి ప్రకాష్ ఎన్నికయ్యారు.ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్,పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ భారీ మెజార్టీతో విజయం సాధించారు.రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తేజస్వి హామీ ఇచ్చారు.తన గెలుపు కోసం సహకరించిన రాష్ట్ర ఐటి అండ్ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రామగుండం ఏం ఎల్ ఏ,పెద్దపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,కృషి చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన తేజస్వి ని



రామగుండం ఏం ఎల్ ఏ మక్కాన్ సింగ్ గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో అభినందించారు.

## భారత రైల్వేలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు డిఎంఆర్ కేస్ వైపే మొగ్గు




కరీంనగర్ టౌన్, డిసెంబర్ 05, ప్రజాజ్యోతి,

భారతదేశవ్యాప్తంగా రైల్వే శాఖలో జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ అనుబంధ సంఘమైన దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ( డి ఎం ఆర్ కే స్) వైపు కార్మికులు మొగ్గు చూపుతున్నారని బి ఎం ఎస్ నేతలు తెలిపారు .గురువారం రోజున బి ఎం ఎస్ నేతలు కరీంనగర్ లో మాట్లాడుతూ సికింద్రాబాద్ డివిజన్లోని కరీంనగర్ కార్మికులందరూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్ సి, ఎస్ టి , ఓబీసీ అసోసియేషన్, ఆర్ కె టి ఎ, ఏఐఆర్టియు , , ఎస్ సి ఎస్ ఆర్ టీ ఏ , రైల్వే ఇంజనీరింగ్ ఫెడరేషన్, ట్రైన్ కంట్రోల్ మేనేజర్ అసోసియేషన్ మద్దతుతో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం దూసుకుపోతుందని, కచ్చితంగా సంఘం ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ నేతలు రైల్వే నాయకులు జడ్ డబ్ల్యూ సి మెంబర్ బొమ్మనవేని చంద్రమౌళి, డివిజన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ పోతరవెన కుమారస్వామి, బూర్ల తిరుపతి, కొత్త శ్రీనివాస్ లను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ , కరీంనగర్ జిల్లా నాయకులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పొలాల్లో కొయ్యకాలు కాల్చవద్దు

చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం ఆర్నకొండలో వరిలో కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ వరి పంటలో కొయ్య కాలు కాల్చడం వల్ల



భూమిలో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. తద్వారా పంటకు అందవలసిన పోషకాలు అందకుండా పంట తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం జరుగుతుందని చెప్పారు. వరి కొయ్య కాల్చే బదులు రోటరీ మాల్చరు ద్వారా దున్ని, 100 కేజీ సూపర్ ఫాస్ట్ వేసుకోవడం ద్వారా కోయకాలు మురుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పంటకు మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్నకొండ సింగల్ విండో చైర్మన్ మినపాల తిరుపతిరావు, సీఈఓ కుమారస్వామి, ఏఈఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు..

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

కొడిమ్యాల,డిసెంబర్ 05,(ప్రజాజ్యోతి):

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడిమ్యాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బస్టాండ్ ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి ఛాతీలో నొప్పి అని



బాధపడుతుండగా స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించగా,అంబులెన్స్ వచ్చే లోపే వ్యక్తి మరణించాడని తెలిపారు.మృతిని ఎడమ చేతిపై రామ మహేష్ అను పచ్చబొట్టు ఉందని,మృతుని వివరాలు తెలిసిన వారు ఎస్సై-8712656831,సీఐ- 8712656818 నెంబర్లకి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

చొప్పదండి, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):

రామడుగు మండలం లోని ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి సుద్దాల దేవయ్య గురువారం పరామర్శించారు.గుండి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు



పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా గోపాలరావుపెట్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బండారి ఐల్లయ్య తల్లి ఇటీవల మరణించిగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శివ, మండల యువ మోర్చా ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్,బూత్ కమిటీ అధ్యక్షుడు రేండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నేల సంరక్షణపై అవగాహన సదస్సు

కొడిమ్యాల,డిసెంబర్ 05,(ప్రజాజ్యోతి):

ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని రైతు వేదికలలో ఏఈఓ లు నేల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మట్టి పరీక్షల వల్ల కలిగే లాభాలు వివరించడం జరిగింది.కార్యక్రమంలో ఏఈఓ లు రాజేష్,ప్రశాంత్,శ్రీలత,గ్రీష్మ,పలువురు రైతులు పాల్గొన్నారు.



## ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి

- **మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**
- **ప్రతి పట్టభద్రుడు డిసెంబర్ 09 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి**
- **పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి**
- **అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 05, (ప్రజాజ్యోతి)

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసిలివారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..

డిసెంబర్ 09లోపు ఓటును నమోదు చేసుకోవాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ డిసెంబర్ 09వరకే ఉందని కేవలం 4 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారనివెల్లడించారు.

ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్కు 91602 94441 వాట్సాఫ్ లి చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు.అని పేర్కొన్నారు.



## కబ్జాల నుంచి కుంటలను, చెరువులను కాపాడాలి

జూలూరుపాడు/ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా చెరువులు, కుంటలు కబ్జాకు గురై నీటి నిలువ ఉండే వీలు లేక భూగర్భ జలాలు అంతరించిపోతూ ఉన్నవి. రైతుల పంటలకు నీరు అందక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నిటికీ పరిష్కారం కావాలి



అంటే మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు నక్షాలో ఉన్నట్లుగా సర్వే చేసి హద్దులు నిర్మిస్తేనే అవి మిగులుతాయని అన్నారు. బుధవారం బ హుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జూలూరుపాడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్, బి.ఎస్.పి పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి జర్రిపోతున్న నరేష్ కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షులు బడుగు వీరస్వామి, చరణ్, బాలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

జూలూరుపాడు/డిసెంబర్ 5( ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో గురువారం ఏఈఓ విజయ భాను ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక



దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేలల ఆరోగ్యంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి దీపక్, ఆనంద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ధర్మరాజు, వెంకటనారాయణ, రైతుసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడుగా మూడ్ రమేష్

### అభినందించిన సహచరులు

జూలూరుపాడు/డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) : మండల వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం




ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షుడిగా మూడు రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనని పలువురు సహచరులతోపాటు స్నేహితులు అభినందించారు. ఈ సందర్భంగా మూడు రమేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## ఖమ్మం,వైస్ ప్రెసిడెంట్, (యూత్ కాంగ్రెస్)గా విజయం సాధించిన బానోత్ కోటేష్ నాయక్

**యూత్ కాంగ్రెస్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు గా భూక్య చిన్నయ్య నాయక్**

రఘునాథపాలెం ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లాలో వెలువడిన యువజన కాంగ్రెస్ఎన్నికల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. గతంలో మాదిరిగా ఈసారి ఆన్లైన్ వేదికగా ఎన్నికలు నిర్వహించారు. మండల, పట్టణ, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో యువజన కాంగ్రెస్ సంబంధించిన వెబ్సైట్, గెలుపొందిన యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 354 ఓట్ల భారీ మెజార్టీతో బానోత్ కోటేష్ నాయక్ ఖమ్మం వైస్



ప్రెసిడెంట్ (యూత్ కాంగ్రెస్) గా ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల ఫలితాలలో 537 ఓట్ల భారీ మెజార్టీతో భూక్యా చిన్నయ్య నాయక్ రఘునాథపాలెం మండల అధ్యక్షునిగా (యూత్ కాంగ్రెస్) ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కోటేష్ నాయక్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నాకు ఇదో పెద్ద అవకాశం అని అన్నారు నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా అని అన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

కారేపల్లి, డిసెంబర్ 5 ప్రజా జ్యోతి: వ్యవసాయ భూమిలో కరెంటు మోటార్ వేస్తూ కరెంట్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీ లోని బోటి తండా నివాసి కొర్ర లాలు (65) గురువారం ఉదయం తన చేను వద్ద గల కరెంటు మోటార్ వేస్తూ ఉండగా కరెంట్ షాక్ తగిలి, మోటార్ కింద ఉన్న బావిలో పడిపోవడంతో, అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య అచ్చమ్మ ఉంది. కొర్ర లాలుకు సంతానం



లేకపోవడంతో, చనిపోయిన వ్యవసాయ భూమి గార్ల మండలంలో ఉండడంతో అతని సోదరుడు కొర్ర శంకర్ కుమారుడు కొర్ర నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు గార్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

**వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం**

**అస్తవ్యస్థంగా ఉన్న రికార్డుల నిర్వహణపై అసంతృప్తి**

**ప్రభుత్వ వైద్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తే కఠినచర్యలు తప్పవు**

**వైద్య సిబ్బంది పనితీరుపై విచారణకి ఆదేశిస్తా**

**కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం మునిసిపాలిటీ /డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి) : కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే గురువారం ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేది లేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక దృష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేసే విధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి



శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

# నడకతో.. రోగాలను జయిద్దాం

### మారుతున్న జీవనశైలితో నడకకు ప్రాధాన్యం

## ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్ల సందడి

**ప్రజల్లో ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ**

భద్రాచలం / డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి ): నేటి ఆధునిక కాలంలో టెక్నాలజీ పెరిగి మానవాళికి శారీరక శ్రమ తగ్గింది. దీంతో అనేకరకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మానసిక ఆందోళన, ఒత్తిడి వంటివి జీవితాలను తలకిందులు చేస్తున్నాయి.





మారుతున్న జీవన శైలి కారణంగా అనేక మంది ఊబకాయం, షుగర్, బీపీ తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు నడక చక్కటి ఆరోగ్య సూత్రమని వైద్యనిపుణులు చెబుతున్నారు. కేవలం మందుల తోనే సరిపెట్టుకోకుండా క్రమం తప్పకుండా వాకింగ్ అలవాటు చేసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని సూచిస్తున్నారు. రెండేళ్లపాటు మరణమృదంగం వాయించిన కొవిడ్ మహమ్మారి సైతం ఆరోగ్యం పట్ల హెచ్చరికలు జారీచేసి వెళ్లింది. ఈ అనుభవంతో ప్రజల్లో కాస్త మార్పు వచ్చింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వారి పరిమితిని బట్టి నడిచేస్తున్నారు. వయస్సుకు సరిపడా అడుగులు వేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు.

**ఉదయం, సాయంత్రం నడక :**

ఉదయం నడక, సూర్యరశ్మితో ఎముకల్లో కాల్షియం లోపా లను అధిగమించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. దీంతో భద్రాచల పట్టణవాసులు సూర్యుడు ఉదయించక ముందే జూనియర్ కళాశాల మైదానం , ఎంపీడీఓ ఆఫీస్ నందు గల పల్లె ప్రకృతి వనం , గోదావరి కరకట్ట ,కూనవరం రోడ్ గుండా భద్రాచలం పొలి మేర వరకు చకచకా నడిచేస్తున్నారు.. ఉదయం వేళ కుదరని వారు మాత్రం సాయంత్రం నుంచి రాత్రి వరకు వాకింగ్ కు సమయాన్ని కేటాయిస్తున్నారు. సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా మారింది. వాకింగ్ అనంతరం వ్యాయామాలు, యోగా చేస్తున్నారు. పాఠశాలల మైదానాలే కాక జాతీయ రహదారి వెంబడి వాకర్స్ సంఖ్య పెరుగుతోంది.

**నడకతో ప్రయోజనాలివే:**

క్రమం తప్పకుండా నడవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్స్ అనే హార్మోన్లు విడుదలై మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, కంగారు అంశాలను అధిగమించవచ్చు. గుండె సంబంధిత జబ్బులు, పక్షవాతం వంటివి దరిచేరవు. గుండె, ఊపిరితిత్తులకు రక్తప్రసరణ సక్రమంగా జరిగి సమర్థవంతంగా పనిచేస్తాయి. అధిక రక్తపోటు, మధుమేహం, కొలస్ట్రాల్ వంటి రోగాలను నియంత్రిస్తుంది. కీళ్లు, కండరాలు సాగుతూ శక్తి పెరిగి నడిచేందుకు పూర్తిస్థాయిలో సమతుల్యత తీసుకువస్తుంది. శరీరం లోని అధిక కొవ్వు శాతాన్ని తగ్గిస్తుంది. శరీరానికి మంచి శ్వాస అధికస్థాయిలో ఆక్సిజన్ తీసుకునేలా చేస్తుంది. ఎముకలు దృఢంగా తయారవుతాయి. మానసికంగా, ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని ఇస్తుంది. రక్తంలోని కొవ్వు కరుగుతుంది విటమిన్ డి లోపం ఉండదు. వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుంది.

**నడక జీవిత కాలాన్ని పెంచుతుంది: పటేల్ లక్ష్మీనారాయణ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు )**



30 సంవత్సరాలు దాటిన వారంతా నడకను దినచర్యగా పెట్టుకోవాలి. నడక వల్ల గుండె, ఊపిరితిత్తులకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. దీంతో గుండె సంబంధింత జబ్బులు దరిచేరవు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు దృఢంగా మారుతాయి.

**వాకింగ్ తో ఉల్లాసం: లకావత్ వెంకటేశ్వర్లు (జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ )**




వాకింగ్ చేస్తుంటే ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేటి రోజుల్లో ప్రతీ ఒక్కరు వాకింగ్ చేయాలి. వాకింగ్ తో బీపీ, షుగర్ వంటి వ్యాధులు రావు. వాకింగ్ చేయని రోజు ఎంతో బద్దకంగా ఉంటుంది. ఏ పనీ చేయాలని పించదు.

## పలు సమస్యలపై ఎంఈఓకు వినతిపత్రం

టేకులపల్లి/డిసెంబర్ 05(ప్రజాజ్యోతి) : టేకులపల్లి సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బాదావత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి కేజీబీవీ పార్వతి అధ్యక్షతన గురువారం కేజీబీవీ, ఉపాధ్యాయులు, వర్కర్స్ ఎంఐఎస్, సీసీఓ, సిఆర్పిఎస్, ఐఈఆర్పిఎస్ ,మెసెంజర్ పలు సమస్యలపై టేకులపల్లి మండల



విద్యాధికారి జగన్ కు (ఎంఈఓ) కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు, కేజీబీవీ, ఉపాధ్యాయులు, వర్కర్స్ ఎంఐఎస్, సీసీఓ, సిఆర్పిఎస్, ఐఈఆర్పిఎస్ , మెసెంజర్ ఉద్యోగులందరి రెగ్యులర్ కొరకు గత సంవత్సరం డిసెంబర్ లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ ప్రభుత్వం రాగానే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్ర , జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 6,7 వ తేదీలో రాష్ట్రంలో ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు , వర్కర్స్ ఎంఐఎస్, సిసిఓ, సిఆర్పి, ఐఈఆర్పి మెసెంజర్ పాల్గొన్నారు.

## కులాంతర వివాహాలకు రక్షణ చట్టం కలిపించాలి

**ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి**

పెనుబల్లి, డిసెంబర్05, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలంలో గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పెనుబల్లి మండల ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అధ్యక్షతన ఇటీవల కాలంలో కులాంతర వివాహం చేసుకున్న పోలీస్ కానిస్టేబుల్ నాగమణి హత్యకు కారకుడైన, యువకుడిని




కఠినంగా శిక్షించాలని నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ నాగమణి పై హత్యకు పాల్పడిన హంతకుడ్ని వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయప్రోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ కొంగరి నాగమణిని గత నెల 10వ తేదీన దళిత యువకుడైన శ్రీకాంత్ వివాహం చేసుకున్నాడని, నాగమణి సోదరుడు తన చెల్లి అయిన నాగమణిని అతి కిరాతకంగా నడిరోడ్డుపై హత్య చేశాడని, మనం బతికున్నది ఎక్కడ సభ్య సమాజం, తలదించుకునే విధంగా ఉందని, ఇటువంటి ఘటనలను పునరావతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, కులాంతర వివాహాలకు రక్షణ చట్టం చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రభుత్వాలు పోలీసులు కాపాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు నాగేశ్వరి, గోళ్ళ పద్మప్రియ, పిట్టల లక్ష్మి, నల్లబోతుల భారతి, సరస్వతి, చిలక, రమణ, తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.

## కామ్రేడ్ ఊట్ల సాంబయ్య వర్ధంతి

ప్రజా జ్యోతి అర్సి మదిర వర్ధంతికి హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావులి. సాంబయ్య గారి నిబద్ధతగల కమ్యూనిస్టుగా,ఆదర్శ ప్రజా ప్రతినిధిగా ప్రజా మననలు



పొందిన సిపిఐ సీనియర్ నాయకులు ఊట్ల సాంబయ్యను మడుపల్లి గ్రామం మరువబోదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు.మడుపల్లి గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఊట్ల సాంబయ్య 11వ వర్ధంతి సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మధిర తాలూకాలో మడుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఊట్ల సాంబయ్య చేసిన కృషి ఎనలేనిది అన్నారు.తాను విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేస్తున్న కాలం నుండి సాంబయ్యతో పరిచయం ఏర్పడిందని తర్వాత కాలంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గా చేస్తున్న సమయంలో కూడా ఏనాడు తన గురించి ఏ పని కోసం రాలేదన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కై పరితపించేవాడు అన్నారు.తెలంగాణ సాయుధరైతాంగంలో పని చేసిన వయసు రిత్యా పెద్దవాడైన చిన్న వాళ్లతో కూడా కలిసిపోయి పార్టీ నిర్మాణంలో ముందుకు సాగాడన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మధిర తాలూకాలో సిపిఐ పార్టీని నిర్మించడంలో ఊట్ల సాంబయ్య కీలకపాత్ర పోషించాడన్నారు.ప్రజల కోసం పనిచేసిన నాయకులని ప్రజల ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు పెరుమల్లపల్లి ప్రకాశరావు, ఎంపి రహీం, మడుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు శ్రీనివాసరావు, మండల నాయకులు పంగా శేషగిరిరావు, నగకృష్ణ చారి,అన్నవరపు సత్యానారాయణ , ఊట్ల కామేశ్వరరావు, ఊట్ల మరుంధతి,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

రఘునాథపాలెం మండలం పంగిడి గ్రామంలోనీ మాజీ సర్పంచ్ షేక్ రాజబలి, తండ్రి అయిన షేక్ బాబు మియ 90 సంవత్సరాలు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు. ఇది తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఆక్కడ చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అని అన్నారు . ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మల్లీ వెంకటేశ్వర్లు ,యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బానోత్ కోటేష్ నాయక్, రఘునాథపాలెం మండలం ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్, మాలోత్ రాము, మంగీలాల్ ,ఉపేందర్ ,భీమ, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ డిఎఫ్ సి బ్యాంక్ రుణ కార్యకలాపాలకు మరింత మెరుగులు

**- పెన్నెంట్ ఫ్యూచర్ రెడీ లెండింగ్ ఫ్యాక్టరీ ప్లాట్‌ఫారమ్ తో సేవలు**

సోమాజిగూడ, డిసెంబర్5(ప్రజాజ్యోతి) : భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ రుణాల కార్యకలాపాలకు మరింత మెరుగులు దిద్దేందుకు సన్నద్ధమైందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం వారు హైదరాబాద్ కేంద్రంగా మాట్లాడుతూ.. వినూత్న ఆర్థిక సాంకేతిక సంస్థ అయిన పెన్నెంట్ టెక్నాలజీ ద్వారా తన రుణ వ్యాపారాన్ని ఇన్నోవేషన్ కోసం మార్చడంలో పెన్నెంట్ ఫ్యూచర్ రెడీ లెండింగ్ ప్లాట్‌ఫారమ్, పెన్ యాప్స్ లెండింగ్ ఫ్యాక్టరీ (పిఎల్ఎఫ్)ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించిందని పేర్కొన్నారు. లోన్ లైఫ్‌సైకిల్‌ను క్రమబద్ధీకరించడం ద్వారా హెచ్డిఎఫ్సి బ్యాంక్ రుణ కార్యకలాపాలకు మరింత మెరుగులు దిద్దేందుకు సెట్ చేయబడిందని పేర్కొన్నారు.

## ప్రయాణికులకు తీపికబురు చెప్పిన రైల్వే

**మొదటిపేజీ తరువాయి..**

జనరల్ బోగీల రూపం కూడా మారబోతున్నది. ఇన్నాళ్లు రైళ్లలో పాతకాలం నాటి సాధారణ బోగీలే ఉన్నాయి. చాలా రైళ్లలో రెండే బోగీలు ఉండటంతో పేద ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దాని కారణంగా జనరల్ బోగీల సంఖ్యను పెంచేందుకు రైల్వేబోర్డు కార్యాచరణ ప్రారంభించింది. కొత్తగా వస్తున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బి పరిజ్ఞానంతో తయారుచేసినవి ప్రవేశ పెడుతున్నారు. పాత తరం ఐసీఎఫ్ బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బి బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటాయి. ఇందులో ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు



జరిగినప్పుడు సైతం తక్కువ నష్టం ఉంటుందంటున్న రైల్వే అధికారులు. ఏసీ, స్లీపర్ క్లాస్ లలో మాత్రమే ఎల్.హెచ్.బి బోగీలను రైల్వే శాఖ ప్రవేశపెడుతూ వచ్చింది. కానీ తాజాగా ఇప్పుడు జనరల్ క్లాస్ లలో ఎల్.హెచ్.బి కోచ్ లను అందుబాటులోకి ఇస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రైళ్లకు ఎల్.హెచ్.బి కోచ్లను 66 కోచ్లను ప్రవేశపెట్టారు. గౌతమి, దక్షిణ్, నారాయణాద్రి తదితర ఎక్స్ప్రెస్ రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి జనరల్ కోచ్ లు వచ్చాయి. రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బి బోగీలను దశలవారీగా జత చేస్తోందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఫలితంగా రోజూ అదనంగా 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుంది. సాధారణ ప్రయాణికులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

## తప్పులు చేస్తే ఉపేక్షించం



**మొదటిపేజీ తరువాయి..**

సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రి యను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్‌లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్‌ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్‌కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్‌గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు. టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్‌కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్‌టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

**మొదటిపేజీ తరువాయి..**

రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంత్రి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.

## రజాకార్లను తలపిస్తున్న రేవంత్ పాలన

**లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్**

హైదరాబాద్,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ప్రజా పాలన పేరుమీద నయా రజాకార్ల రాజ్యం మళ్లీ వచ్చిందని.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ చూపిస్తున్న జులుం చూస్తే స్పష్టంగా అర్థం అవుతున్నదని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. మీ దుర్మార్గమైన పాలనను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఏడాది కాలంగా మీరు చేస్తున్న దోపిడి చూస్తే ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైంది.. ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు యత్నిస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే.. ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. హరీశ్‌రావును అరెస్టు చేసి భయపెట్టించాలనుకోవడం.. సీఎం మూర?త్వమే. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డితో పాటు మిగతా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మె ల్యే

ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 5, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ మాజీ పార్లమెం టు సభ్యుడు సోయం బాపూ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎ మ్మెల్యే ఆత్రం సక్కులు కాంగ్రె స్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోయం బాపూ రావు గతంలో బీజేపీ ఎంపిగా ఆదిలాబాద్ నుంచి గెలుపొందారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజక వర్గం నుంచి ఎమ్మె ల్యే అభ్యర్థి గా పోటీ చేసి ఓడి పోయారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ బిజెపి టికెట్ ను ఆశించిన ప్పటికీ అదిష్టానం నిరాకరించి చివరి క్షణంలో బిఆర్ ఎస్ పార్టీ నుంచి వచ్చిన గోడం నగేష్ టికెట్ కరారు చేసి ఎన్నికల బరిలోకి దింపింది. అప్పటి నుంచి సోయం పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉ న్నా రు.
పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఆత్రం సక్కు గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలు పొంది బిఆర్ ఎస్ పార్టీ లో చే రారు. గత



ఎన్నికల్లో ఆసీఫా బాద్ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే సక్కుకు కాదని జడ్పీ చైర్మన్ గా ఉన్న కోవ లక్ష్మి కి టికెట్ ఇచ్చారు. తిరిగి బిఆర్ ఎస్ పార్టీ సక్కు ను ఏమాత్రం అసంతృప్తి కి గురి చేయకుండా గత పార్లమెంటు ఎన్నికల్లో ఆదిలాబాద్ టికెట్ ను ఖరారు చేసి ఎన్నికల బరిలోకి దింపింది. దీంతో ఆయన ఓటమి పాలయ్యారు. ఈ ఓటమి తో ఆయన నిరాశ చెందారు. దీంతో వారు మాజీ లు గానే మిగిలిపోయిన వీరి రువురూ వారు కొన సాగుతు న్న పార్టీలకు రాజీ నామా చేసి గురువారం కాంగ్రెస్ పార్టీ గూటి కి చేరారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ కూడా పాల్గొ న్నారు.

## ముగిసిన శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలు

ముధోల్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి): ఈ రోజు ముధోల్ మండలం లోని అష్ట గ్రామం లో శ్రీ రామాలయ నూతన దేవాలయం అందరిని కాపాడే వారు శ్రీ రాముడు, సీత దేవి, శ్రీ లక్ష్మణడు మరియు హనుమతుని విగ్రహాల ప్రతిష్టపన అంగరంగ



వైభవం గ జరిగింది గత రెండు రోజుల నుండి గ్రామస్తులు అందరూ. కుల మత బేధం లేకుండా భక్తి శ్రద్ధ లతో మంగళ హరతులతో ఊరేగింపు లో పాల్గొని దర్శనం చేసుకొని స్వామి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు. ఈరోజు చివరి రోజు గత మూడు రోజుల నుండి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈవేడుకలకు మాధవనంద సరస్వతీ, శ్రీ రంగం పీఠం స్వామి వారు మరియు బాసర వేద పండితులు మురళి బృందం రావటం జరిగింది. వారు బ్రహ్మాండమైన పూజలు చేసి విగ్రహా ప్రతిష్ట చేశారు. ఈ దేవాలయానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినది. మరి ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసినది. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్,



ఆలయ కమిటీ సభ్యులు,విడిసి సభ్యులు, మాజీ సర్పంచ్ మరియు మెంబెర్స్, యువకులు, ముఖ్యంగా మహిళా సోదరిమానులు పాల్గొనటం జరిగింది. మరియు ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు గడ్డిగారి విఠల్ రెడ్డి, భైంసామార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటిల్, మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి, కిష్టయ్య,గౌతమ్, నరేష్,సుధాకర్, కాంతారావు మరియు కాంట్రాక్టర్ ఖాసీమ్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

**మొదటిపేజీ తరువాయి..**

నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉ పసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.



హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగ స్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెం డో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీ డియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీ డియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోదైంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోదైంది. ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని విమర్శించారన్న కారణంతో కేసు నమోదు చేశారు.



### మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా

# ఫడ్నవీస్

### ప్రమాణ స్వీకారం

**మొదటిపేజీ తరువాయి..**

కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువరు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ–శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి..**

చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హాఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967